


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**మహిళా సాధికారతే సీఎం చంద్రబాబు ధ్యేయం**

- ఆడ బిడ్డల పట్ల వివక్ష చూపొద్దు
- బాల్యవివాహాలను అడ్డుకోండి : మంత్రి సవిత పిలుపు
- మహిళ రక్షణకు “శక్తి” యాప్ ఒక ఉక్కు కవచం

6

# అమరావతికి హడ్కో రుణం

- రూ.11వేల కోట్లకు సీఎం చంద్రబాబు సమక్షంలో ఒప్పందం



ఏపీ సీఎం చంద్రబాబు సమక్షంలో హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (హడ్కో)- సీఆర్డీఏ మధ్య ఒప్పందం జరిగింది. ఒప్పందం ప్రకారం రాజధాని అమరావతిలో నిర్మాణాలకు హడ్కో రూ.11వేల కోట్ల రుణం ఇవ్వనుంది. ఈ మేరకు గత జనవరి 22న ముంబయిలో నిర్వహించిన హడ్కో బోర్డు సమావేశంలో అంగీకారం తెలిపారు. ఒప్పందం పూర్తయిన నేపథ్యంలో త్వరలో ఆ నిధులను విడుదల చేయనున్నారు. కార్యక్రమంలో మంత్రి నారాయణ, హడ్కో సీఎండీ సంజయ్ కుల్ శ్రేష్ఠ పాల్గొన్నారు.

2





# అమరావతిలో అమరజీవి స్మారకం

- 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేస్తాం
- అమరజీవి నివాసాన్ని మ్యూజియంగా తీర్చిదిద్దుతాం
- స్వగ్రామంలో ఆరోగ్యకేంద్రం, హైస్కూల్ నిర్మిస్తాం
- 12 నెలలు 12 కార్యక్రమాలతో 125వ జయంత్యుత్సవాలు
- శ్రీరాములు స్ఫూర్తితో 2047కి రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేస్తాం
- జయంత్యుత్సవంలో నివాళి అర్పించిన సీఎం చంద్రబాబునాయుడు

3

ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు 58 రోజులపాటు కఠోర దీక్ష చేసి ఆత్మ బలిదానం చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని 58 అడుగుల ఎత్తుతో అమరావతి రాజధానిలో ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. వచ్చే జయంతినాటికి విగ్రహ నిర్మాణం పూర్తిచేసేందుకు కృషి చేస్తామన్నారు. అమరావతిలోనే మెమోరియల్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఆయన స్వగ్రామమైన పడమటిపల్లిలోని నివాసాన్ని మ్యూజియంగా రూపుదిద్దుతామని, ఆధునిక వసతులతో ఆరోగ్య కేంద్రం, హైస్కూల్ భవనాన్ని, గ్రామస్తుల విన్నపం మేరకు బకింగ్‌హామ్ కెనాల్‌పై బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

# క్రీడా సంప్రదాయానికి కొత్త చిగురు

- 18 నుంచి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు క్రీడా పోటీలు
- పాత సాంప్రదాయాన్ని పునరుద్ధరించిన సీఎం చంద్రబాబు
- గత ఐదేళ్ల పాలనలో ఇటువంటి కార్యక్రమాలే జరపలేదు
- ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

4



గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో టూరిజం పూర్తిగా దెబ్బతిందని, అలాగే క్రీడలను సైతం పక్కన పడేశారని చీఫ్ విప్ జీవీ అంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం టూరిజం, క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, మన రాష్ట్రం నుంచి ఒలంపిక్ బంగారు పతక సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. సీఎం చంద్రబాబు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు మళ్లీ పాత సాంప్రదాయాన్ని పునరుద్ధరించటం గొప్ప నిర్ణయన్నారు. విద్యాశాఖ ద్వారా విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు పెంపొందేలా విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని చీఫ్ విప్ జీవీ అన్నారు.

# మీ నమ్మకమే మీ విజయం

**టెన్త్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి, విద్యామంత్రి**

**విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రకటించిన రవాణా మంత్రి**

**ఆత్మవిశ్వాసంతో హాజరవ్వండి: మంత్రి సవిత**

2



టెన్త్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. టెన్త్ పరీక్షలు ఆరంభమవుతున్న నేపథ్యంలో ఆదివారం ఎక్స్ వేదికపై పోస్టు పెట్టారు. ‘10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న యువ స్నేహితులందరికీ శుభాకాంక్షలు! పరీక్షలు మీ విద్యా ప్రయాణంలో కీలకమైన మైలురాయి. దృష్టి కేంద్రీకరించండి, కష్టపడి చదివి పరీక్షలు రాయండి.

మీ సమయాన్ని తెలివిగా నిర్వహించడం మీ చేతుల్లో పని. మీపై నమ్మకం ఉంచుకోవడం గుర్తుంచుకోండి, విజయం మీ వెంటే ఉంటుంది’ అని పోస్టులో పేర్కొన్నారు.

## విద్యామంత్రి లోకేష్ శుభాకాంక్షలు



పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ విద్యామంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ చక్కగా పరీక్షలు రాయాలని, మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, ఎటువంటి ఒత్తిడికి గురికావద్దని సూచించారు. ‘ఇన్నాళ్లూ మీరు చదివిన కష్టం ఫలితం రూపంలో వచ్చే పరీక్షా సమయం ఇది. ప్రశాంతంగా ఉండండి. సమయాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో పరీక్ష పూర్తి చేయండి. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మంచినీరు,తగిన సౌకర్యాలు ఏర్పాటు చేసాం. విజయీభవ’ అని లోకేష్ పేర్కొన్నారు.



# అమరావతికి హడ్కో రుణం


## రూ.11వేల కోట్లకు సీఎం చంద్రబాబు సమక్షంలో ఒప్పందం

అమరావతి (చైతన్య రథం): ఏపీ సీఎం చంద్రబాబు సమక్షంలో హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (హడ్కో)– సీఆర్డీఏ మధ్య ఒప్పందం జరిగింది. ఒప్పందం ప్రకారం రాజధాని అమరావతిలో నిర్మాణాలకు హడ్కో రూ.11వేల కోట్ల రుణం ఇవ్వనుంది. ఈమేరకు గత జనవరి 22న ముంబయిలో నిర్వహించిన హడ్కో బోర్డు సమావేశంలో అంగీకారం తెలిపారు. ఒప్పందం పూర్తయిన నేపథ్యంలో త్వరలో ఆ నిధులను విడుదల చేయనున్నారు. కార్యక్రమంలో మంత్రి నారాయణ, హడ్కో సీఎండీ సంజయ్ కుల్ శ్రేష్ఠ పాల్గొన్నారు.

# మీ నమ్మకమే మీ విజయం

## టెన్త్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి, విద్యామంత్రి

## విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రకటించిన రవాణా మంత్రి



అమరావతి (చైతన్య రథం): టెన్త్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. టెన్త్ పరీక్షలు ఆరంభమవుతున్న నేపథ్యంలో ఆదివారం ఎక్స్ వేదికపై పోస్టు పెట్టారు. '10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న యువ స్నేహితులందరికీ శుభాకాంక్షలు! పరీక్షలు మీ విద్యా ప్రయాణంలో కీలకమైన మైలురాయి. దృష్టి కేంద్రీకరించండి, కష్టపడి చదివి పరీక్షలు రాయండి. మీ సమయాన్ని తెలివిగా నిర్వహించడం మీ చేతుల్లో పని. మీపై నమ్మకం ఉంచుకోవడం గుర్తుంచుకోండి, విజయం మీ వెంటే ఉంటుంది' అని పోస్టులో పేర్కొన్నారు.

### విద్యామంత్రి లోకేష్ శుభాకాంక్షలు



పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ విద్యామంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ చక్కగా పరీక్షలు రాయాలని, మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, ఎటువంటి ఒత్తిడికి గురికావద్దని సూచించారు. 'ఇన్నాళ్లూ మీరు చదివిన



కష్టం ఫలితం రూపంలో వచ్చే పరీక్షా సమయం ఇది. ప్రశాంతంగా ఉండండి. సమయాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో పరీక్ష పూర్తి చేయండి. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మంచినీరు, సౌకర్యాలు ఏర్పాటు చేసాం. విజయీభవ' అని లోకేష్ పేర్కొన్నారు.

### టెన్త్ విద్యార్థులకు ఉచిత ప్రయాణం: మంత్రి మండిపల్లి

పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణ సదుపాయం కల్పించినట్టు రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు. సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు విద్యార్థులకు ఉచిత ప్రయాణ సదుపాయం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. విద్యార్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు జయప్రదంగా పదో తరగతి పరీక్షలు రాయాలని ఆకాంక్షించారు. తల్లితండ్రుల ఆశలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తూ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆంగ్ల మాధ్యమంలో 5,64,064 మంది, తెలుగు మాధ్యమంలో 51,069 మంది సోమవారంనుంచి పరీక్షలు రాయనున్నారు. మార్చి 17నుంచి ఏప్రిల్ 1వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. విద్యార్థులు హాల్ టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సులో ఉచితంగా పరీక్షకు వెళ్లొచ్చు.

### ఆత్మవిశ్వాసంతో హాజరవ్వండి: మంత్రి సవిత

నేటినుంచి జరగబోయే టెన్త్ పరీక్షలకు హాజరుకాబోతున్న బీసీ హాస్టళ్ల విద్యార్థులతో పాటు ఇతర విద్యార్థులకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత శుభాకాంక్షలు తెలిపారు. ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరు కావాలని సూచించారు. ఈమేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారంనుంచి రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలకు ఇతర విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులతో పాటు బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లకు చెందిన విద్యార్థులు హాజరుకాబోతున్న నేపథ్యంలో మంత్రి సవిత 'ఆల్ ది బెస్ట్' తెలిపారు. విద్యార్థి జీవితంలో టెన్త్ పరీక్షలు ఓ మైలురాయన్నారు. ఎంతో ప్రాధాన్యమున్న పదో తరగతి పరీక్షల సమయంలో ఎటువంటి ఒత్తిడికీ లోను కావొద్దని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు హాజరు కావాలని సూచించారు. పది పరీక్షా ఫలితాల్లో ఎప్పటిలాగే ఎంజేపీ స్కూళ్లు, బీసీ హాస్టళ్ల విద్యార్థులు సత్తా చాటాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తమ ప్రాంతం గర్వపడేలా ఉత్తమ ఫలితాలు సాధించాలని మంత్రి సవిత ఆకాంక్షించారు.



# గోపాలపురంలో డయేరియా కలకలంపై సీఎం చంద్రబాబు ఆరా



*అమరావతి (చైతన్య రథం): తూర్పు గోదావరి జిల్లా గోపాలపురంలో డయేరియా ప్రబలటంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. డయేరియా నివారణకు తక్షణ చర్యలు, మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. డయేరియా ప్రబలిన దాదాపు పది గ్రామాలలో 20 వైద్య బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అధికారులు సీఎంకు వివరించారు. అవసరమైతే మరికొన్ని ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఇంటింటి సర్వే జరిపి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని, ఎటువంటి ప్రమాదం లేదని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు.*

# అమరజీవి త్యాగఫలితమే ఆంధ్ర రాష్ట్రం

## పొట్టి శ్రీరాములు జయంతిలో మంత్రి భరత్ నివాళి

కర్నూలు (చైతన్య రథం): తెలుగు రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాముల త్యాగం చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు అందరమూ ఐక్యంగా కృషి చేద్దామని మంత్రి టీజీ భరత్ పిలుపునిచ్చారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా చిల్డ్రన్స్ పార్క్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలుగు ప్రజలందరూ నిత్యం స్మరించుకోదగిన మహానుభావుడు అమరజీవి పొట్టి శ్రీరాములని అన్నారు. తెలుగు ప్రజలంతా కలిసి ఉండాలని ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ఆయన జీవితాన్నే త్యాగం చేశారని గుర్తు చేశారు. యువతకి పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర తెలియాలని, ప్రజల కోరిక మేరకు పొట్టి శ్రీరాములుకి భారతరత్న వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. భారతరత్న ఇవ్వాలన్న విన్నపాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు.



# అమరావతిలో అమరజీవి స్మారకం




- 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేస్తాం
- అమరజీవి నివాసాన్ని మ్యూజియంగా తీర్చిదిద్దుతాం
- స్వగ్రామంలో ఆరోగ్యకేంద్రం, హైస్కూల్ నిర్మిస్తాం
- 12 నెలలు 12 కార్యక్రమాలతో 125వ జయంత్యుత్సవాలు
- శ్రీరాములు స్ఫూర్తితో 2047కి రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేస్తాం
- జయంత్యుత్సవంలో నివాళి అర్పించిన సీఎం చంద్రబాబునాయుడు

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు 58 రోజులపాటు కఠోర దీక్ష చేసి ఆత్మ బలిదానం చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని 58 అడుగుల ఎత్తుతో అమరావతి రాజధానిలో ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. వచ్చే జయంతినాటికి విగ్రహ నిర్మాణం పూర్తిచేసేందుకు కృషి చేస్తామన్నారు. అమరావతిలోనే మెమోరియల్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా పొట్టి శ్రీరాములు స్వగ్రామమైన పడమటిపల్లిలోని నివాసాన్ని మ్యూజియంగా రూపుదిద్దుతామని, గ్రామంలో ఆధునిక వసతులతో ఆరోగ్య కేంద్రం, హైస్కూల్ భవనాన్ని నిర్మిస్తామన్నారు. గ్రామస్తుల విన్నపం మేరకు బకింగ్ హామ్ కెనాల్‌పై బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఉండవల్లి నివాసంలో నిర్వహించిన శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో సీఎం చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

### పొట్టి శ్రీరాములు త్యాగఫలమే భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది

జనం కోసం, తెలుగు జాతికోసం పొట్టి శ్రీరాములు బతికారు. భూమిపై ఎంతోమంది పుడతారు కానీ కొందరే చరిత్రలో నిలిచిపోతారు. తెలుగువారి చరిత్ర ఉన్నంత వరకు పొట్టి శ్రీరాములు గుర్తుంటారు. ఆయన చేసిన త్యాగ ఫలితమే భాషా ప్రాయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది. బ్రిటిష్‌వారు ప్రజలను ఇబ్బందులుపెట్టి, ఇక్కడి సంపదనంతా వారి దేశానికి తరలించుకుపోయారు. బ్రిటిష్ వారు పాలనా సౌలభ్యం కోసం కొన్ని ప్రెస్సిడెన్సీలను ఏర్పాటు చేశారు. స్వాతంత్ర్యం వచ్చాక ప్రజల్లో ప్రగాఢమైన ఆత్మాభిమానం వచ్చింది. పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న మద్రాసులో పుట్టారు. పుట్టింది మద్రాసులోనైనా వారి కుటుంబం మొదట నెల్లూరులోనే ఉంది. ఏ భాష మాట్లాడేవారిని ఆ భాషవారే పాలించుకునే అవకాశం రావాలని పొట్టి శ్రీరాములు కోరుకున్నారు. తెలుగు భాష మాట్లాడేవారికి ప్రత్యేకంగా ఒక రాష్ట్రం కావాలని పోరాడి ఆత్మార్పణ చేశారు. ఆయన పోరాటం చేసే సమయంలో ప్రజలు పెద్దగా ముందుకురాలేదు. ఆ సమయంలో కేంద్రం కూడా దిగిరాలేదు. అయినా 58 రోజులపాటు కఠోర దీక్షచేసి 1952 డిసెంబర్ 15న ఆత్మబలిదానం చేశారు. పొట్టిశ్రీరాములు చనిపోయిన తర్వాత ప్రజల్లో ఆగ్రహావేశాలు రేకెత్తాయి. దీంతో ప్రత్యేక రాష్ట్రం ఇస్తున్నామని 1952 డిసెంబర్ 19న పార్లమెంట్‌లో నెహ్రూ ప్రకటించారు. 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయనున్నట్లు ఆ ఏడాది మార్చి 25న నాటి ప్రధాని నెహ్రూ ప్రకటించారు. అక్టోబర్ 1న ఆంధ్రరాష్ట్రం స్వపరిపాలనలోకి వచ్చింది. తర్వాత తెలంగాణలో కలిసిపోవడం, మళ్లీ 2014లో రెండు రాష్ట్రాలుగా విడిపోడం జరిగిపోయింది. అందుకే ఆయన ఆత్మబలిదానాన్ని డిసెంబర్ 15ను ఘనంగా నిర్వహించాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### 2047నాటికి నెంబర్-1 రాష్ట్రంగా మార్చేందుకు కృషి చేస్తున్నాం

పొట్టి శ్రీరాములు త్యాగంతో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌ను 2047నాటికి నెంబర్ వన్‌గా మార్చాలని పనిచేస్తున్నాం. ఆయన పేరుతో మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన అభిమానులు, సమాజం ముందుకొచ్చి త్యాగాలను గుర్తు చేసేలా ట్రస్ట్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ముందుకొచ్చిన వారిని అభినందిస్తున్నా. ప్రజలు చేసేది స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. వ్యక్తుల త్యాగాలు ఒకట్రెండు రోజులు గుర్తుంచుకోవడం కాదు... చరిత్ర ఉన్నంత వరకు గుర్తుంచుకుని భావితరాలకు వారి స్ఫూర్తిని అందించాలి. తెలుగుజాతి కోసం ఏ విధంగా ఆత్మబలిదానం చేశారో చరిత్ర తెలియని వారికి వివరించాలి. పొట్టి శ్రీరాములు పేరును నెల్లూరు జిల్లాకు పెట్టింది మేమేనని చంద్రబాబు స్పష్టం చేశారు.

### 12 నెలలు...12 కార్యక్రమాలు

ఈ రోజుకు 125వ జయంతి వేడుకల్లోకి అడుగుపెట్టాం. వచ్చే ఏడాది మార్చి 16 వరకు ప్రతినెలా ఒకటి చొప్పున 12 రకాల కార్యక్రమాలు చేపడతాం. అప్పటికి 125వ జయంతి ఉత్సవాలు పూర్తవుతాయి. ఈ ఉగాది నుంచి పీ4 విధానాన్ని అమలు చేస్తున్నాం. ఇది జయప్రదం చేస్తే సమజాంలో సుస్థిరత ఉంటుంది. పెద్దపెద్ద భవనాలు కడుతున్నాం.... కానీ పక్కనే ఉన్నవారికి కనీసం ఇల్లు కూడా ఉండటం లేదు. అందరం సమానంగానే పుడతాం. కానీ చదువుకుని కొందరు అవకాశాలు ఉపయోగించుకుని ఇంకొందరు ఊహించని స్థాయికి వెళ్లిపోతారు. ఊర్లో ఉండేవారు అక్కడే ఉండిపోతారు. అందుకే పేదలను పైకి తీసుకురావాలి. రాబోయే 5 ఏళ్లలో పేదరిక నిర్మూలనకు ప్రతివ్యక్తి జీవన ప్రమాణాలను పెంచేందుకు ఇబ్బందిలేకుండా ప్రభుత్వం చొరవ తీసుకుంటుంది. వైశ్యుల్లోనూ పేదలున్నారు. సమాజహితం కోసం అందరూ పని చేయాలి. పొట్టి శ్రీరాములు స్ఫూర్తిని మనం ముందుకు తీసుకెళ్లాలి. తెలుగు రాష్ట్రం కోసం ఆయన ఆత్మబలిదానం చేశారు. కనీసం తెలుగుజాతి కోసం మీరు పదిమందిని పైకి తీసుకురావాలి. పదిమందికి ఆయన త్యాగాలను వివరించి స్ఫూర్తినివ్వాలి' అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## అమరజీవిని సదా స్మరించుకుందాం

*పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా సీఎం ఘన నివాళి*

అమరావతి (చైతన్య రథం): తెలుగువారందరూ నిత్యం స్మరించుకోదగిన మహానుభావుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్మరించుకున్నారు. అమరజీవి జయంతి సందర్భంగా ఆదివారం ఎక్స్‌లో పోస్టు పెడుతూ 'ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన ఆత్మత్యాగం తెలుగువారి దృఢసంకల్పానికి నిదర్శనం. ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళు లర్పిస్తున్నాను. అమరజీవి త్యాగాన్ని సదా స్మరించుకుందాం' అని పోస్టులో పేర్కొన్నారు.

### మంత్రి లోకేష్ నివాళి

ఆంధ్ర రాష్ట్ర సాధనకు ఆమరణ దీక్ష చేపట్టి, ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా మంత్రి లోకేష్ ఘన నివాళి అర్పించారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ 'తెలుగురాష్ట్ర సాధనకు ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు జీవితం అందరికీ ఆదర్శం. ఆయన త్యాగం చిరస్మరణీయం. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణకు జీవితాంతం కృషిచేశారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు అందరం పునరంకితమవుదాం' అని పోస్టులో విద్య, ఐటీ మంత్రి లోకేష్ పేర్కొన్నారు.



# అమరజీవి మనకు ఆదర్శం

## పొట్టి శ్రీరాములకు నివాళి అర్పించిన మంత్రి సత్యకుమార్

ధర్మవరం (చైతన్య రథం): ఆంధ్ర రాష్ట్రావతరణకు ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శమని వైద్య, ఆరోగ్యమంత్రి సత్యకుమార్ అన్నారు. పొట్టిశ్రీరాములు జయంతి సందర్భంగా సత్యసాయి జిల్లా ధర్మవరం కాలేజీ సర్కిల్‌లో శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు ఆ మహనీయుడు అందించిన సేవల్ని ప్రతి ఒక్కరూ సదా స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన పట్టుదల, దృఢచిత్తం, సంకల్పం ఎప్పటికీ ఆదర్శనీయం, ఆచరణీయమన్నారు. ఆ మహానుభావుని స్ఫూర్తితో రాష్ట్ర పునర్నిర్మాణానికి, సమున్నత ప్రగతికి అంకితమవుదామని మంత్రి సత్యకుమార్ పిలుపునిచ్చారు.



# అమరజీవి ఆశయ సాధనకు కృషి చేద్దాం

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



పెనుకొండ (చైతన్య రథం): తెలుగు రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాముల త్యాగం చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు అందరమూ ఐక్యంగా కృషి చేద్దామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో అమరజీవి జయంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి ఆమె పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, పట్టుదలకు, కార్యదక్షతకు మారుపేరు అమరజీవి పొట్టి శ్రీరాములని కొనియాడారు. పొట్టి శ్రీరాముల వంటి నాయకులు పదిమంది ఉంటే ఏడాదిలోనే భారతదేశానికి స్వాతంత్ర్య తీసుకురావొచ్చిన అప్పట్లో మహాత్ముడు కొనియాడిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. తెలుగు ప్రజలు ఆత్మ గౌరవంతో బతకాలంటే ప్రత్యేక రాష్ట్రం అవసరమని భావించిన పొట్టి శ్రీరాములు 58 రోజుల పాటు అమరణదీక్ష చేస్తూ ప్రాణత్యాగం చేశారన్నారు. ఆయన ఆత్మ బలిదానంతోనే ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటయిందన్నారు. పొట్టి శ్రీరాములు హరిజనోద్ధరణకు కూడా ఎంతో కృషిచేశారన్నారు. ఆనాడు దేవాలయాల్లో హరిజనులకు ప్రవేశకల్పించాలని పోరాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములని కొనియాడారు. తెలుగుజాతి ఉన్నంత వరకు పొట్టి శ్రీరాములు జీవించే ఉంటారన్నారు. అమరజీవి పోరాటం, ప్రాణార్పణం గురించి భవిష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పొట్టి శ్రీరాముల పట్టుదల, అంకుఠిత దీక్ష నేటి యువతకు ఎంతో అవసరమన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరమూ కృషి చేద్దామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి ప్రాణ త్యాగఫలమే ఆంధ్రరాష్ట్రం

## పొట్టి శ్రీరాములు ఆశయాలకు అనుగుణంగా కూటమి పాలన

## మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



అమరావతి (చైతన్య రథం): బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన కృషి మరువలేనిదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. ఆదివారం పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని ఒంగోలు నగరంలోని సి.వి.ఎన్. రీడింగు రూము సెంటర్లో ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, మాల కార్పొరేషన్ చైర్మన్ పి.విజయ్ కుమార్ అమరజీవికి నివాళి అర్పించారు. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆత్మత్యాగం చేసిన మహెూన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని మంత్రి నివాళి అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధునిగా ఆయన పోరాట పటిమ స్ఫూర్తిదాయకమన్నారు. పొట్టి శ్రీరాములు ఆశయాలకు అనుగుణంగా కూటమి పాలన సాగుతోందన్నారు. తెలుగు ప్రజలు నెం.1 ఉండాలన్నదే సీఎం చంద్రబాబు ఆశయమన్నారు. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం 50 ఏళ్ళు వెనక్కి వెళ్ళింది. గాడితప్పిన రాష్టాన్ని నేడు చంద్రబాబు తన విజన్‌తో అభివృద్ధి చేస్తున్నారని మంత్రి డోలా అన్నారు.

# ఏడాదిలో శ్రీరాములు విగ్రహం ఏర్పాటు

## అమరజీవికి నివాళి అర్పించి ప్రకటించిన ఎంపీ శివనాథ్



విజయవాడ (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణకు ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శం. అందుకే అలాంటి మహనీయుడు ఆశయాలను, ఆలోచనలను స్ఫూర్తిగా పొందేందుకు వచ్చే ఏడాదికల్లా పశ్చిమ నియోజకవర్గంలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ఆర్యవైశ్య డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ ఆధ్వర్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని సామరంగ చౌక్ సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన పొట్టి శ్రీరాములు 125వ జయంతి కార్యక్రమంలో ఎంపి కేశినేని మాట్లాడారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అమరజీవి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనాన్ని ఏర్పాటు చేయాలనే కృతనిశ్చయంతో వున్నారన్నారు. ఇక పశ్చిమ నియోజకవర్గాన్ని అత్యంత సుందరంగా ఆధునీకరణ చేసేందుకు చేపట్టబోయే పనుల్లో భాగంగా మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు విగ్రహాం ఏర్పాటు చేస్తామన్నారు. పొట్టి శ్రీరాములు జీవితం ఎప్పటికీ అనుసరణీయమన్నారు. తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం అనితరసాధ్యమంటూ ఎంపీ శివనాథ్ కొనియాడారు.

# క్రీడా సంప్రదాయానికి కొత్త చిగురు

- 18 నుంచి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు క్రీడా పోటీలు
- పాత సాంప్రదాయాన్ని పునరుద్ధరించిన సీఎం చంద్రబాబు
- గత ఐదేళ్ల పాలనలో ఇటువంటి కార్యక్రమాలే జరపలేదు
- ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



అమరావతి (చైతన్య రథం): ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు 18నుంచి విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఉత్సాహపూరిత వాతావరణంలో క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్టు ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో క్రీడాప్రాంగణాన్ని సందర్శించిన అనంతరం టెన్నిస్ కోర్టులో ఆదివారం చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు విలేకరుల సమావేశం నిర్వహించారు. గతంలో ఈ సాంప్రదాయం ఉండేదని, గత ప్రభుత్వం శాసనసభ సంస్కృతి సాంప్రదాయాలకు తిలోదకాలు ఇచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు మళ్లీ పాత సాంప్రదాయాన్ని పునరుద్ధరించటం గొప్ప నిర్ణయన్నారు. మానవుడి దైనందిన జీవితంలో ట్రైస్, బిజీలైఫ్‌నుంచి క్రీడాపోటీలు ఉపశమనాన్ని ఇస్తాయన్నారు. అందుకే -ప్రతి నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం స్టేడియంలను అభివృద్ధి చేయనున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు, టూరిజానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని చీఫ్ విప్ జీవీ అన్నారు.



కూటమి ప్రభుత్వం పార్టీలతో సంబంధం లేకుండా అందరినీ క్రీడాపోటీలకు ఆహ్వానించడం జరిగిందన్నారు. అందరూ వస్తారని ఆశిస్తున్నామని చీఫ్‌విప్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు దాదాపు 12రకాల ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 18, 19 తేదీల్లో మధ్యాహ్నం 3గంటల నుండి క్రికెట్, టెన్నిస్, టెన్నికాయిట్, త్రోబాల్, బాడ్మింటన్, కబడ్డీ, వాలీబాల్, వందమీటర్ల పరుగు పందెం, టగ్ ఆఫ్ వార్, టెబుల్ టెన్నిస్ తదితర ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని వివరించారు. అలాగే ఈనెల 20న హరిత బెర్మ్ పార్క్‌నందు బడ్జెట్ డిన్నర్‌తో పాటు క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో టూరిజం పూర్తిగా దెబ్బతిందని, అలాగే స్పోర్ట్స్‌ను సైతం పక్కన పడేశారని చీఫ్ విప్ జీవీ ఆవేదన వ్యక్తం చేశారు. కాని కూటమి ప్రభుత్వం టూరిజం, స్పోర్ట్స్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, మన రాష్ట్రంనుంచి ఒలంపిక్ బంగారు పతక సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. విద్యాశాఖ ద్వారా విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు పెంపొందేలా విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ దశాబ్దం క్రితం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు క్రీడాపోటీలు నిర్వహించే సాంప్రదాయం ఉండేదని, మళ్లీ సీఎం చంద్రబాబు ఈ సాంప్రదాయాన్ని కొనసాగించడం హర్షణీయమన్నారు. విపక్ష సభ్యులు కేవలం హెూదా కావాలి, మైక్ కావాలంటున్నారు కాని సభకు వస్తే తప్పకుండ వారికి మాట్లాడే అవకాశం ఇస్తామని, వారు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఏపీఎల్‌ఏ సెక్రటరీ ప్రసన్నకుమార్, టీడీఎల్పీ ఇన్‌చార్జి కోనేరు సురేష్, శాఫ్ ఏవో రమావత్ వెంకట రమణానాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పది పరీక్ష కేంద్రాల్లో వసతులు కల్పించండి

## విద్యాశాఖకు మంత్రి కింజరాపు ఆదేశాలు

అమరావతి, (చైతన్యరథం): పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యాశాఖ అధికారులను వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. ప్రధానంగా తాగునీరు, విద్యుత్ సౌకర్యం, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా బెంచీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థినీ విద్యార్థులు అసౌకర్యాలకు తావులేకుండా పటిష్టంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని ఎక్కడ ఇబ్బందులు పడకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య బృందాలు ఏర్పాటు చేయాలని

వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స అందించే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# రిసోర్స్ సెంటర్‌కు శంకుస్థాపన

## పాల్గొన్న పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర

పార్వతీపురం, (చైతన్యరథం): పంచాయతీరాజ్ శాఖకు మంజూరైన రిసోర్స్ సెంటర్‌కు ఎమ్మెల్యే విజయచంద్ర శంకుస్థాపన చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పిన వెంటనే ఈ కేంద్రం మంజూరుకు కృషి చేశారన్నారు. మన్యం జిల్లా ఏర్పడిన అనంతరం గత ప్రభుత్వం ఈ జిల్లాను గాలికి వదిలేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లాలో మౌలిక సదుపాయాల కల్పనకు బాటలు వేస్తున్న దన్నారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం , ప్రభుత్వ కార్యాలయాల సముదాయం ఏర్పాటుకు తమ వంతు కృషి చేస్తు న్నామన్నారు. జిల్లాలోని జంఝావతి మెడికల్ కళాశాలల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు మరో 15 రోజుల్లో జిల్లాకు తీసుకు వస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కన్నా పార్వతీపురం మన్యం అభివృద్ధిలో వెనకంజలో ఈ జిల్లా ఉందని, దీన్ని అభివృద్ధి పథంలో తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని అన్నివనరులు ఉండేటట్టు జిల్లాలోని నలుగురు ఎమ్మెల్యేలు ప్రోత్సాహం అందిస్తున్నారని, అందులో భాగంగానే రిసోర్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ రిసోర్స్ కేంద్రాన్ని 10 నెలల్లోగా పూర్తి చేయించేందుకు తనవంతు కృషి చేస్తామని ఎంఎల్ఏ అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

### 2,246 మంది లబ్ధిదారుల గుర్తింపు

నియోజవర్గంలోని ప్రతి పేదవాడికి సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చిందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. ఇందులో భాగంగా 2,246



మంది అర్హులను గుర్తించి,, వారు పక్కా గృహాలు పూర్తిచేసేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని దీంతోపాటుగా నిరుపేద ప్రజలకు ఏ పార్టీకి చెందిన వారైనా వారికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామ న్నారు. నియోజవర్గంలోని బలిజిపేట, సీతానగరం, పార్వతీపురం అర్బన్ పరిధిలోని పీఎంఏవై లబ్ధిదారులకు ప్రభుత్వ నుంచి అదనపు సాయం మంజూరైందన్నారు. నియోజవర్గంలో గతంలో గృహ నిర్మాణాలు చేపట్టి మధ్యస్థంలో నిలిపివేసిన బీసీ,ఎస్సీ లబ్ధిదారులకు సాయం కింద రూ.50,000, ఎస్టీ లబ్ధిదారులకు 75000, పీవీటీజీ లబ్ధిదారులకు లక్ష రూపాయలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరజీవితోనే భాషా ప్రయుక్త రాష్ట్రాలు: ఎమ్మెల్యే విజయచంద్ర



పార్వతీపురం, (చైతన్యరథం): దేశంలో భాషా ప్రయుక్తరాష్ట్రాల ఏర్పాటుకు అమరజీవి పొట్టి శ్రీరాములే కారణమని మ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన అమరజీవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల గర్వించదగ్గ వ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు. ప్రపంచంలోనే ప్రతిచోట ఈ జయంతి ఉత్సవాలు జరుపుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈయనను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని అన్నారు. బ్రిటీష్ వారి కాలంలో తెలుగువారు ఎక్కువగా ఉన్నప్పటికీ వారికి వారి హయాంలో ఎలాంటి ఆదరణ లేకపోయిందన్నారు. ఈయన వెలుగులోకి వచ్చిన అనంతరం పార్లమెంట్లో తెలుగు అనువాదాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అనంతరం మిగతా భాషలు కూడా పార్లమెంట్లో అనువదించారన్నారు. ఆయన స్ఫూర్తితోనే తెలుగువారు తెలుగు రాష్ట్రాన్ని సగర్వంగా ఏర్పాటు చేసుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయసాధనకు అందరం విజన్ 2047 సాధనకు కృషి చేద్దామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొట్టి శ్రీరాములు స్మరిస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపును సందర్శించిన ఎంపీ కలిశెట్టి



ఎచ్చెర్ల, (చైతన్యరథం): ఎచ్చెర్ల నియోజక వర్గం రణస్థలం మండలం రణస్థలం గ్రామంలో హెల్పింగ్ హాండ్స్, మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును విజయనగరం జిల్లా పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యువత ఇలాంటి మంచి కార్యక్రమం చేయడం ఆనందంగా ఉందన్నారు. హెల్పింగ్ హాండ్స్ సభ్యులు చాలా మంచి సహాయ కార్యక్రమాలు చేస్తున్నారని, నిరుద్యోగ యువతకి కాంపిటేటివ్ బుక్స్ వేసవి కాలం దృష్ట్యా చలివేంద్రం ఏర్పాటు చేయడం పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం డయాలసిస్ , క్యాన్సర్ పేషెంట్లకు ఆర్థిక సహాయం అందిస్తూ రణస్థలం హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మిగతా యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. అప్పట్లో అన్నయ్య సహదేవుడు ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఎంతగానో ఉపయోగపడ్డారని, అని గుర్తు చేసుకున్నారు. యువతకి ఏ అవసరం వచ్చినా అప్పలనాయుడు అన్నివేళలా అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో రణస్థలం యూత్ మహిళలు హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు సర్పంచ్ భానుజి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శైవక్షేత్ర పునఃప్రతిష్ట

గురజాల, (చైతన్యరథం): పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, దాచేపల్లి మండలం, గామాలపాడు గ్రామంలోని నాయకురాలు నాగమ్మ ప్రాంగణంలో విశ్వధర్మ పరిరక్షణ వేదిక – సాధుపరివార్ సంయుక్త ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు జంగా కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో శ్రీ పార్వతీ దేవి సమేత చెన్నమల్లిఖార్జున స్వామి వార్ల దేవస్థానము (పల్నాడు శ్రీ మహా శైవక్షేత్రము) పున: ప్రతిష్ట సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ బొల్ల రాజగోపాల్ నాయుడు, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు జంగా కృష్ణ మూర్తి , తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వధర్మ పరిరక్షణ వేదిక సాధుపరివార్ పూజ్య స్వామీజీలు, మఠాధిపతులు, ఆశ్రమాధిపతులు, భక్తులు పాలొన్నారు.








# చిరస్మరణీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు

## మంత్రి డాక్టర్ నిమ్మల నివాళి

పాలకొల్లు, (చైతన్యరథం): పొట్టి శ్రీరాములు ఆశయాలకు అనుగుణంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోడీ సహకారంతో ప్రజా రాజధాని అమరావతి వైపు ప్రపంచం చూసేలా తీర్చిదిద్దనున్నారని మంత్రి రామానాయుడు అన్నారు. ఆదివారం పాలకొల్లులోని గాంధీ బొమ్మల సెంటర్లో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కూటమి నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలిపేందుకు ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజులు నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగ నిరతి స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రజా రాజధాని అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహంతో పాటు స్మృతి వనం ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం తెలుగు ప్రజలకు ఎంతో గర్వకారణం అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ప్రజాపాలన సాగుతుందని మంత్రి తెలిపారు.



స్వాతంత్ర్య ఉద్యమంలో శ్రీరాములు నిస్వార్థ పోరాటయోధునిగా మహాత్మా గాంధీజీ నుంచి ప్రశంసలు అందుకున్నారని తెలిపారు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన చేసిన ప్రాణత్యాగంతో రాష్ట్రం ఏర్పడిందన్నారు. దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అదే పునాది అయ్యిందని తెలిపారు. బహుజనులు ఆలయ ప్రవేశాలకు, బడుగు బలహీన వర్గాలు వారికి బాసటగా నిలిచిన మహానుభావుడు అని మంత్రి కొనియాడారు. పొట్టి శ్రీరాములు త్యాగం, సత్యం, అహింస, హరిజనోద్ధరణకు జీవితమంతా ధారపోసిన మహా పుణ్య పురుషుడు శ్రీరాములు అని అన్నారు. అమరజీవి ఆశయ సాధన కోసం పునరంకితం అవుదామన్నారు. రాష్ట్ర అభివృద్ధికి మనమంతా కలిసికట్టుగా అడుగులు వేద్దామని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు అంగర రామ్మోహన్, నాయకులు గండేటి వెంకటేశ్వరరావు,పెచ్చెట్టి బాబు, కర్నేని గౌరు నాయుడు, బోనం చినబాబు, తులా రామలింగేశ్వరరావు, ఉన్నమట్ల కపర్ధి, జక్కంపూడి కుమార్, శ్రీకాకొల్లు వెంకన్న , గాది సుబ్బారావు, గాది వెంకన్న, ఇమిడి రాజేష్ ,కోడి విజయభాస్కర్, కర్నేని గౌరునాయుడు, పొట్నూరి శ్రీనివాస్, బందెల భాస్కరరావు, కదలి గోపాలరావు,చినమిల్లి గణపతి రావు, సెడగం సురేంద్ర, బిట్ట లక్ష్మీనారాయణ, దీప్తి అప్పారావు,మేడిశెట్టి కేశవ పట్టణ ఆర్యవైశ్యులు, పట్టణ ప్రజలు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూర్ మసీద్ పెద్దలకు రూ.1.50 లక్షలు అందచేత

### - ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం: ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం, (చైతన్యరథం) : తాము ఇచ్చిన మాటకు కట్టుబడి ఆ మాటను నిలబెట్టుకున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఇటీవల ఇఫ్తార్ విందుకు స్థానిక తాడితోటలోని నూర్ మసీదుకు వెళ్లిన ఆయన అక్కడ షెడ్డు నిర్మాణం కోసం రూ.1.50 లక్షలు తమ భవానీ చారిటబుల్ ట్రస్టు తరుపున అందచేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన ఆ హామీ మేరకు సదరు మసీదు పెద్దలకు ఆదివారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ రూ.1.50 లక్షలను అందచేశారు. త్వరితగతిన షెడ్డు నిర్మాణం పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఏ అవసరం, కష్టం వచ్చినా తాము అండగా ఉంటామన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. 2014లో నగరంలోని మసీదులు అభివృద్ధి, షాదీఖానా నిర్మాణాల కోసం అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ తో పలు జీవోలు తీసుకురావడం జరిగిందని, తదుపరి అధికారంలోకి వచ్చిన వైకాపా వాటిని నిర్లక్ష్యం చేసిందన్నారు. ఇప్పుడు మళ్లీ మన ప్రభుత్వం వచ్చినందున నిలిచిపోయిన అభివృద్ధి పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఆ అల్లాహ్ ఆశీసులు అందరిపై ఉండాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆకాంక్షించారు. రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదన్నారు. ఇమామ్లు మోజాన్లకు ఇచ్చే గౌరవ వేతనాన్ని తమ కూటమి ప్రభుత్వం పెంచిందన్నారు. త్వరలోనే వక్ఫ్ బోర్డు కమిటీలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో ముస్లిం మైనారిటీలు పాల్గొన్నారు.



## అమరజీవికి ఘనంగా నివాళులు

నిడదవోలు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బురుగుపల్లి శేషారావు ఆదేశాల మేరకు నిడదవోలు పట్టణ టిడిపి అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు సారథ్యంలో నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు124వ జయంతి వేడుకలు. ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఈయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ ఆకుతోట సతీష్ కుమార్, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతే సీఎం చంద్రబాబు ధ్యేయం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- మహిళల ఆర్థిక ఉన్నతికి ఎన్నో పథకాలు అమలు
- ఆడ బిడ్డల పట్ల వివక్ష చూపొద్దు
- బాల్యవివాహాలను అడ్డుకోండి : మంత్రి సవిత పిలుపు
- మహిళ రక్షణకు "శక్తి" యాప్ ఒక ఉక్కు కవచం



పెనుకొండ, (చైతన్యరథం): మహిళా సాధికారతే సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయమని, మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో జాబిలి మాసపత్రిక 12 వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం సత్యసాయి జిల్లా రచయిత సంఘం ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో రాణించిన మహిళలకు మహిళా శిరోమణి పురస్కారాలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి పాల్గొన్న మంత్రి సవిత మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి అన్న ఎన్టీఆర్ తో పాటు సీఎం చంద్రబాబు కూడా అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. మహిళలతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన అన్న ఎన్టీఆర్ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా మహిళా యూనివర్శిటీని ప్రారంభించారన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా ఆస్తిలో సగ భాగం కల్పించారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు సైతం తన పాలనలో మహిళలకు వెన్నుదన్నుగా నిలిచారన్నారు. విద్య, ఉద్యోగావకాశాల్లో 33.33 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. రాజకీయాల్లోనూ వారికి ప్రాధాన్యమిచ్చారన్నారు. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా భరోసా ఇస్తూ పలు పథకాలను రూపకల్పన చేశారన్నారు. డ్వాక్రా సంఘాల ఏర్పాటు చేసి, మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్య కల్పించారన్నారు. దీపం పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇటీవల మహిళా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా 11.50 లక్షల మంది మహిళలకు మేలు కలిగేలా రూ.4 వేల కోట్ల విలువైన రుణాలు, ప్రయోజనాలు సీఎం చంద్రబాబునాయుడు అందించారన్నారు. 1 లక్షా 2 వేల మంది మహిళలకు టైలరింగ్ లో శిక్షణ అందజేసి, ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తున్నామన్నారు.

### ఆడ బిడ్డల పట్ల వివక్ష చూపొద్దు

ఆడబిడ్డల పట్ల నిర్లక్ష్య ధోరణి, వివక్ష సరికాదని మంత్రి సవిత తెలిపారు. మగ బిడ్డలతో సమానంగా ఆడ బిడ్డలకు అన్ని అవకాశాలు కల్పించాలన్నారు. అదే సమయంలో మగ బిడ్డలకు తోటి మహిళలతో గౌరవప్రదంగా మెలిగేలా చూడాలన్నారు. ఆడ బిడ్డల విద్యకు ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం ఎన్ని అవకాశాలు, పథకాలు కల్పించినా ప్రజల నుంచి బాలికా విద్యకు, ఉన్నతికి ప్రోత్సాహం ఉండాలన్నారు.

### బాల్య వివాహాలను అడ్డుకోండి...

నేడు మహిళలు అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్నారని, పురుషులతో సమానంగా వృత్తుల్లో నైపుణ్యం సాధిస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు. రాష్ట్రపతి, కేంద్ర ఆర్థిక మంత్రి, ఐఏఎస్ లు, ఐపీఎస్ లుగా ఎందరో మహిళలు సత్తా చాటుతున్నారన్నారు. ప్రస్తుత ఆధునిక సమాజంలోనూ బాల్య వివాహాలు జరగడం విచారకరమన్నారు. బాల్య వివాహాలను అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఇందుకోసం స్వచ్ఛంద సేవా సంస్థలు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అదే సమయంలో తల్లిదండ్రులు కూడా బాధ్యతతో మెలగాలని హితవు పలికారు.



### మహిళ రక్షణకు "శక్తి" యాప్ ఒక ఉక్కు కవచం

ప్రతి ఒక్క మహిళ మొబైల్లో "శక్తి" యాప్ డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి సహాయం పొందవచ్చు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మహిళలు, బాలికల భద్రత కొరకు శక్తి యాప్ (SHAKTI App) ను రూపొందించింది. ఈ యాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు, అత్యాచారాలు, మరియు ఇతర హింసాత్మక సంఘటనలను నివారించటానికి ఎంతగానో ఉపయోగ పడు తుంది. ప్రతి ఒక్క మహిళ, గృహిణులు విద్యార్థినిలు, బాలికలు మొబైల్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందాలని మంత్రి సవిత తెలిపారు. ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా ఎస్.ఓ.ఎస్ బటన్ నొక్కిన వెంటనే వారు ఉన్న ప్రాంతం వివరాలు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కు, డయల్ 112 నెంబర్ కు చేరుతుంది. వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకొని వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న, ఆర్డీవో సువర్ణ, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

### మాజీమంత్రి ప్రత్తిపాటి

నాదెండ్ల, (చైతన్యరథం): ప్రజారోగ్యానికి కూటమిప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని, ఎన్టీఆర్ వైద్యసేవల కింద భవిష్యత్ లో రూ.25లక్షల ఆరోగ్యబీమాను ముఖ్యమంత్రి చంద్రబాబు అందుబాటులోకి తీసుకురానుండటమే అందుకు నిదర్శనమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. నాదెండ్ల మండలంలోని గణపవరంలో ప్రగతి నారి శక్తి సంస్థ సారథ్యంలో కాటూరి మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటైన ఉచిత వైద్య శిబిరాన్నిప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి స్థానికుల్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం అందించే ఆరోగ్యబీమాతో పాటు సీ.ఎం.ఆర్.ఎఫ్ సాయం కూడా ప్రజల ఆరోగ్యానికి బాసటగా నిలుస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడం కోసం గ్రామాల్లో ఉచితంగా వైద్యశిబిరాలు నిర్వహిస్తున్న కాటూరి వైద్యకళాశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపిన ప్రత్తిపాటి, ప్రజలు ఇటువంటి వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అత్యాధునిక పరికరాలతో కూడిన వైద్యపరీక్షల మొబైల్ ల్యాబ్ ను స్వయంగా పరిశీలించిన ప్రత్తిపాటి అన్నిరకాల పరీక్షలకు సంబంధించిన సామగ్రి, పరికరాలతో మొబైల్ ల్యాబ్ ను బాగా తయారుచేశారని కళాశాల వైద్యుల్ని మెచ్చుకున్నారు. అన్నిరకాల వైద్యపరీక్షలతో పాటు, నాణ్యమైన మందులు, ఉచిత వైద్యసేవల్ని అందుబాటులో ఉంచడాన్ని మాజీమంత్రి స్వాగతించారు. ప్రముఖ వైద్యసంస్థలు, పేరుమోసిన వైద్యులు సామాజిక బాధ్యతలో భాగంగా పేదప్రజలకు నాణ్యమైన వైద్యసేవల్ని అందించేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి కోరారు. సంపాదించడం అందరూ చేస్తారని, దేవుడిచ్చే సొమ్ములో కొంత భాగాన్నైనా పేదలకోసం వినియోగించడం అనేది కొందరికే సాధ్యమవుతుందన్నారు. అందరం పైకి ఆరోగ్యంగానే ఉన్నట్టు కనిపిస్తామని, శరీరంలో ఎక్కడ ఏ సమస్య ఉందో తెలియాలంటే వైద్య



పరీక్షలతోనే సాధ్యమవుతుందన్నారు. గణపవరం గ్రామస్తులు తమకు తాముగా వైద్యశిబిరం ఏర్పాటుకు చొరవచూపడాన్ని ప్రత్తిపాటి ప్రశంసించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గంగా శ్రీనివాసరావు, గ్రామ నాయకులు వలేటి హిమామంతరావు, పొట్లూరి దేవి, పెంట్యాల శ్రీను, శేషయ్య, పొట్లూరి సింధురి, హరిబాబు, కాటూరి మెడికల్ వైద్య బృందం తదితులున్నారు.

## బధిర మహిళల కోసం ఘనంగా మహిళా దినోత్సవం



విజయవాడ, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ కార్యక్రమం ఠాకూర్ గ్రంథాలయ పరిషత్ సమావేశ మందిరం రాఘవయ్య పార్క్‌లో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరుపున జి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దివ్యాంగ మహిళలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని బధిర మహిళలకు భరోసా ఇచ్చారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా బధిర మహిళలకు కుట్టు మిషన్, బ్యూటిషన్ మొదలు వాటిలో శిక్షణ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు. బదిర మహిళల సంఘానికి స్థలం కేటాయించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దివ్యాంగులకు 3000 నుంచి 6000కు పెంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి మూగ చెవిటి భాష అనువాదకులు కారడి రాజు ఎన్టీఆర్ జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ ఆఫ్ ఉమెన్ అధ్యక్షులు యన్ ధరణికుమారి, ప్రధాన కార్యదర్శి అరుణ మరియు రాష్ట్ర నలుమూలల నుంచి 250 మంది బధిర మహిళలు పాల్గొన్నారు.

## సౌరవిద్యుత్తుకు ప్రోత్సాహం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడి



రాయదుర్గం, (చైతన్యరథం): రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పత్తికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని డి.హీరేహల్ మండలం కాదలూరు గ్రామంలో సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ కు భూములిచ్చిన రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాను. వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు రైతులకు అవగాహన కల్పించాను. విద్యుత్ రంగంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలపటానికి ప్రయత్నిస్తున్నారు. గాలి, సోలార్ ద్వారా దేశంలో ఎంత విద్యుత్ ఉత్పత్తి చేస్తారో అందులో మూడో వంతు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉత్పత్తి చేస్తామని ప్రధానికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అందుకు అవసరమైన విద్యుత్ లైన్ల ఏర్పాటుతో పాటు పవర్ గ్రిడ్ కోసం రూవేల కోట్ల ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ఈ సోలార్ ప్రాజెక్టు ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ప్రతి ఎకరానికి ఏడాదికి రూ.31వెలు చొప్పున రైతు అకౌంట్ కు జమ చేయడం జరుగుతుంది. ఎన్టీపీసీ, జిందాల్ లాంటి విద్యుత్ ఉత్పత్తి కంపెనీలకు కేవలం మీ భూములు అద్దెకు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని వివరించాను. భూమిపై అన్ని హక్కులూ రైతులకే ఉంటాయని తెలిపాను.. కావాల్సినప్పుడు భూమి ఎవరికైనా అమ్ముకోవచ్చని, కుటుంబ సభ్యులు బాగపరిష్కారాలు కూడా చేసుకోవచ్చని తెలిపాను. ప్రతి రెండేళ్లకు 5శాతం చొప్పున అద్దె పెంచడం జరుగుతుందని తెలిపారు.

## పాకాలలో ప్రజలతో ముఖాముఖి

### - పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే తనయుడు వినీల్

పాకాల, (చైతన్యరథం): పాకాల మండలంలోని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్వగ్రామం పులివర్తివారిపల్లిలో తెలుగు యువతతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాని కుమారుడు యువ నాయకుడు పులివర్తి వినీల్ హాజరయ్యారు. పులివర్తి వినీల్‌కు పాకాల మండలం తెలుగు యువత ఘన స్వాగతం పలికింది. యువతను రాజకీయంగా ఎదుగుదలకు టిడిపి పార్టీ మంచి అవకాశాలను ఇస్తుందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలోని యువతి యువకులకు మన ప్రియతమ ముఖ్యమంత్రి మరియు యువ నాయకుడు నారా లోకేష్ మంచి భవిష్యత్తు ను ఇస్తారన్నారు. రాబోయే కాలంలో టిడిపి పార్టీలో కష్టపడ్డ యువతకు మంచి ప్రాధాన్యం లభిస్తుందన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలోని యువతకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. గ్రామంలో కానీ పార్టీలో కానీ ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని యువతకుపిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని యువతకు ఎప్పుడూ



అందుబాటులో ఉండి మీ ఎదుగుదలకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానే తెలిపారు. పార్టీలోని సీనియర్లను అనుసరించి వారి అడుగుజాడల్లో నడవాలని యువతకు సూచించారు. ప్రజాస్వామ్యంలో హత్యా రాజకీయాలకు తావు లేదన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే హత్యా రాజకీయాలు

### - పెద్దిరెడ్డి కుటుంబంపై టీడీపీ ఫైర్

రాయచోటి, (చైతన్యరథం): పుంగనూరులో తెదేపా సీనియర్ కార్యకర్త రామకృష్ణ నాయుడు హత్య ఘటనపై తెదేపా రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు మీడియా సమావేశం నిర్వహించారు. ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల కోసమే పెద్దిరెడ్డి కుటుంబం హత్య రాజకీయాలకు పాల్పడుతుంది. గతంలో మద్యం పాలసీ ని ప్రశ్నించిన దళిత యువకుడిని హత్య చేసిన పాపం పెద్దిరెడ్డి కుటుంబానికే దక్కింది. చిత్తూరు జిల్లాలో పాడి రైతుల పట్ల కూడా అమానుషంగా వ్యవహరించారు. లిశ్రీకాకుళం జిల్లాకు చెందిన టీడీపీ కార్యకర్తలు పుంగనూరు మీదుగా సైకిల్ యాత్ర చేస్తుంటే వారి పట్ల పాశవికంగా వ్యవహరించడం దుర్మార్గం. పుంగనూరులో గత ఎన్నికల సమయంలో పెద్దిరెడ్డి ఆగడాలను అడ్డుకున్నందుకే రామకృష్ణ నాయుడును హతమార్చారన్నారు.

కూటమి ప్రభుత్వం చట్టబద్ధంగా వ్యవహరించడంతోనే హత్యలకు పాల్పడుతున్న వారిపై చర్యలు కాస్త ఆలస్యం అవుతున్నాయి రామకృష్ణ నాయుడును



చంపిన హంతకులు, వారి వెనుక ఉన్న వైసీపీ నేతలు ఎవరిని ప్రభుత్వం వదలదు పోలీసులు ఇంకా వైసీపీ మాయలోనే ఉన్నారు విధులలో అలసత్వం వహించి కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా వ్యవహరించే పోలీసుల వైఖరి మార్చుకోవాలన్నారు. హత్యకు గురైన రామకృష్ణ నాయుడు కుటుంబాన్ని పార్టీ అన్ని విధాల ఆదుకొని అండగా ఉంటుందన్నారు. పెద్దిరెడ్డి కుటుంబం ఇకనైనా హత్య రాజకీయాలు మానుకోవాలన్నారు. దళిత పేద వర్గాలపై పెద్దిరెడ్డి కుటుంబం దాడులు హత్యలకు పాల్పడుతోందన్నారు. వైకాపా ఆగడాలను ప్రజలు గుర్తించాలన్నారు. అధికారం పోయిన పెద్దిరెడ్డి కుటుంబానికి అహంకారం తగ్గలేదన్నారు. పార్టీ కార్యకర్తలను భయ పెట్టాలని చూస్తే ఉపేక్షించే ప్రసక్తే ఉండదన్నారు. రామకృష్ణ నాయుడు కుటుంబాన్ని పరామర్శించి ఆదుకునేందుకు పార్టీ పెద్దలు భరోసా ఇచ్చారు, వైకాపా ఆగడాలకు వంతపాడే పోలీసులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్ హుస్సేన్, వీరబల్లి మండల టీడీపీ అధ్యక్షులు భాను గోపాల్ రాజు, టీడీపీ నాయకులు నంద కుమార్, నేతి రామ్మోహన్, ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి అరాచకాలకు చరమగీతం: గొల్ల

పుంగనూరు, (చైతన్యరథం): పుంగనూరులో తెలుగుదేశం కార్యకర్తను హత్య చేసిన వైసీపీ శ్రేణులు అలాగే గతంలో ఆదివారం తిరుపతి సంగతి తీసుకుంటే గతంలో మా సొంత బామ్మర్ది కుమారుడిని కూడా హత్య చేసిన వైసీపీ శ్రేణులు, దిగువ స్థాయి పోలీసులు అధికారుల వల్ల పుంగనూరులో పార్టీ సీనియర్ కార్యకర్త హత్యకు గురి కావడం చాలా బాధాకరమని మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా గానీ అటు పెద్దిరెడ్డి గానీ తన అనుచరులు గానీ గుండాయిజంతో నెట్టుకొస్తామని భ్రమలో ఇంకా కూడా ఉన్నారు. మా నాయకుల పట్ల కార్యకర్తలు పట్ల ఇలాంటి ఘటనలు పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఏ పార్టీ వారైనా సరే తగిన విధంగా గౌరవమిచ్చాము, అధికారం ఉంది కదా అని మీ మీద విచ్చలవిడిగా చెల్లరేగితే మీ మాజీ ముఖ్యమంత్రి తో సహా ఎవరైతే దౌర్జన్యాలకు పాల్పడ్డారో ఒక్కరు కూడా మిగిలే పరిస్థితి ఉండదు. ఈ రోజున చంద్రబాబు నాయుడు కానీ లోకేష్ కానీ ఏదైనా ఉంటే చట్టబద్ధంగా న్యాయపరంగా దాన్ని తీసుకెళ్లలే గాని మన చేతుల్లో ఏమీ ఉండదని పదే పదే మాకు తెలియజేస్తూ ఉన్నారు. కానీ ఈరోజు జరిగిన సంఘటనకి జగన్ మోహన్ రెడ్డి ఏ విధంగా సమాధానం చెపుతారని చెప్పి మేము నిలదీస్తున్నాము. అదేవిధంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ విధంగా హత్యాకాండలు ప్రేరేపించి రాజకీయం చేస్తే వచ్చే రోజులు తగిన గుణపాఠం కచ్చితంగా చెబుతాము, అదేవిధంగా న్యాయపరంగా చట్టపరంగా ఖచ్చితంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు.

### దళితులకు ఆలయ ప్రవేశం చేయించిన..

# మానవతావాది పొట్టి శ్రీరాములు

- ఆయన ఆలోచనలను, భావాలను అందరం ప్రోత్సహించాలి
- షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు
- స్టోన్ హౌస్ పేటను పొట్టి శ్రీరాములు నగర్‌గా పేరు మార్చే ప్రయత్నం చేస్తాం
- కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నుడా చైర్మన్

నెల్లూరు, (చైతన్యరథం): అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండు వద్ద గల శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నివాళి అర్పించారు. 124 సంవత్సరాలు గడిచిన ఆయనను మనం గుర్తు చేసుకుంటున్నామంటే వారి త్యాగ ఫలితమేనని అన్నారు. వారు చేసిన త్యాగాలు భావితరాలకు తెలియాల్సిన అవసరం ఉందని తెలిపారు.

మనమంతా మద్రాసీలు అని పిలవబడే సమయంలో తెలుగు మాట్లాడే వారందరికీ ప్రత్యేక రాష్ట్రం ఉండాలని 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి అమరులయ్యారని అన్నారు. ఆయన చేసిన దీక్ష ప్రభావం యావత్ భారతదేశం మీద పడిందని అన్నారు. స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ స్ఫూర్తితో క్విట్ ఇండియా మూమెంట్, ఉప్పు సత్యాగ్రహంలో చురుగ్గా పాల్గొన్నారని అన్నారు.

సమాజంలో వివక్షత ఉండకూడదని గుడిలో అందరికీ ప్రవేశం ఉండాలని దళితుల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని అన్నారు. వారి ఆలోచనలను భావాలను అందరం ప్రోత్సహించాలన్నారు. కుల వివక్షతను క్రమంగా పోగొట్టాలని అన్నారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు.

ధనలు ఆర్యవైశ్యులు ముందుంటారు అంటారు. పొట్టి శ్రీరాములు వల్ల ఆర్యవైశ్యులు ఉద్యమాల్లో కూడా ముందున్నారని తెలిపారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజులు పోరాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఆయన పేరు నెల్లూరు జిల్లాకు పెట్టడం మన అదృష్టమని నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు పేరు ఉన్న స్టోన్ హౌస్ పేట ను పొట్టి శ్రీరాములు నగర్ గా మార్చే ప్రయత్నం చేస్తామని అన్నారు. హరిజనులకు దేవాలయ ప్రవేశాలు చేయించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు దర్శి హరికృష్ణ, కువ్వారపు బాలాజీ, జాఫర్ షరీఫ్, మిర్చి రవి ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అమరజీవికి నివాళి అర్పించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలు అర్పించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి గిద్దలూరు ఎమ్మెల్యే, ముత్తుముల అశోక్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు తెలుగు రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం ప్రాణాలను త్యజించిన అమరజీవి శ్రీరాములు అని, వారి ఆశయ సాధన కోసం ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సోదరులు, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కనిగిరి అభివృద్ధికి కంకణం

*- కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి*

కనిగిరి, (చైతన్యరథం): నడికుడి – శ్రీ కాళహస్తి రైలు మార్గంలో ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడారు. కనిగిరిని అభివృద్ధి చేయాలన్నదే ధ్యేయంగా పని చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. కనిగిరి సమీపంలోని పేరంగుడిపల్లి వద్ద ఇళ్ళు కోల్పోతున్న నిర్వాసితులను కలిసి మాట్లాడారు. చెప్పిందే చేస్తా అండగా ఉంటా అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఎమ్మెల్యే భరోసా కల్పించడంతో అక్కడ రైల్వే పనులకు ఆటంకం తొలగిపోయింది. రైల్వే అధికారి జగదీష్, తహసీల్దార్ రవిశంకర్, ఇతర అధికారులు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.





## త్యాగాలకు మారుపేరు ఆర్యవైశ్యులు

**నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వెల్లడి**

నెల్లూరు, (చైతన్యరథం): త్యాగాలకు, సేవా కార్యక్రమాలతో పాటు శాంతియుత పోరాటాలు చేయడంలో ఆర్యవైశ్యులు ముందుంటారని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మార్పణ చేసిన పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వాసి కావడం గర్వకారణమని ఆయన అన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆత్మకూరు బస్టాండ్ లో ఉండే ఆయన విగ్రహానికి టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. టిడిపి హయాంలోనే నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నామకరణం చేయడం జరిగిందని గుర్తు చేశారు. హరిజనులను ఆలయ ప్రవేశం చేయించిన ఘనత కూడా శ్రీరాములుకు దక్కుతుందన్నారు. స్టోన్ హౌస్ పేటను పొట్టి శ్రీరాములు నగర్ గా మార్చేందుకు ప్రభుత్వంతో మాట్లాడతామని కోటంరెడ్డి హామీ ఇచ్చారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆదుకుంటాం

**- మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**



మడకశిర, (చైతన్యరథం): మడకశిర పట్టణం వ్యవసాయ మార్కెట్ లో జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పరిశీలించారు. మడకశిర పట్టణ వ్యవసాయ మార్కెట్లో జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని వ్యవసాయ మార్కెట్ అధికారు ADM పుట్టపర్తి నరసింహమూర్తి, DEE ఎస్ రఘునాథ్‌తో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించి దాదాపు షెడ్ 30 లక్షలు పైపులు 2 కోట్ల నాలుగు లక్షలు వరకు నష్టం జరిగిందని అంచనా వేయడం జరిగింది. సంఘటన స్థలంలో ఏ విధంగా అగ్ని ప్రమాదం జరిగిందో అధికారులను అడిగి తెలుసుకొని బాధ్యులను వెంటనే గుర్తించాలని డిమాండ్ చేయడం జరిగింది. అమరావతి వెంకటపాళ్యం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం కార్యక్రమం ఉన్నందున టిటిడి పాలకమండలి సభ్యులు అందరూ వెంకటపాళ్యం లోనే ఉండడం వల్ల ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అగ్ని ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించడానికి వీలుకా నందున చర వాణి ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి పర్యవేక్షించి వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. అగ్ని మంటల నుంచి పక్కనే ఉన్న మైనార్టీ కాలనీ ప్రజలకు ఏ విధమైన నష్టం కాకుండా తొందరగా మంటలార్పిన పావగడ, హిందూపురం, పెనుగొండ, మడకశిర, అగ్నిమాపక సిబ్బందికి మడకశిర పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తార్ సాబ్, క్లస్టర్ ఇంఛార్జి నాగరాజు, కౌన్సిలర్లు ఉమాశంకర్, హనుమంతు, ప్రధాన కార్యదర్శులు రంగే గౌడ్, పుల్లయ్య, తెలుగు యువత తిమ్మరాజు, డాక్టర్ సెల్ కృష్ణమూర్తి, దాదు, మీడియా కోఆర్డినేటర్ రవి, డీలర్లు, యూనిట్, బూత్ ఇన్చార్జులు నాయకులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా: ఎమ్మెల్యే దగ్గుపాటి

**- ఇవ్వాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ**
**- గత ఐదేళ్లలో మైనార్టీలకు ఉన్న పథకాలన్నీ ఎత్తివేశారు**
**- రంజాన్‌కి వారం రోజులు ముందే మసీదుల్లో మరమ్మతులు, మౌలిక సదుపాయాలు కల్పించాం**





అనంతపురం, (చైతన్యరథం): గతంలో ముస్లిం సోదరులకు రంజాన్ వచ్చిందంటే పండుగ ఘనంగా చేసుకునే విధంగా తోఫా ఇచ్చేవారని.. అయితే గత ఐదేళ్లలో దానిని రద్దు చేశారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రంజాన్ తోఫా తిరిగి ప్రారంభించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గుల్జర్ పేటలోని మసీదులో టిడిపి మైనార్టీ నాయకుడు ఖలందర్, ఆజాద్ నగర్ లో టిడిపి నాయకుడు నూర్ మహమ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వారిచేత ఉపవాస దీక్షల్లో విరమింపజేశారు ఆ తర్వాత ముస్లిం సోదరులకు స్వయంగా ఆయన భోజనం వడ్డించారు. వారితో కలిసి భోజనం కూడా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనదని నగరంలో హిందువులు, ముస్లింలు ఒకరికొకరు సహకరించుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ మాసం మారుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ముస్లిం సోదరులు అంటే ప్రత్యేకమైన అభిమానం ఉందని అన్నారు. అందుకే రంజాన్ కు వారం ముందే మసీదుల్లో మరమ్మతులు మౌలిక వసతులు కల్పనకు నిధులు ఇచ్చారన్నారు. నగరంలోని మసీదుల్లో మౌలిక వసతుల కల్పన చేసే విధంగా మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు ఇచ్చామన్నారు. గత ఐదేళ్లలో ముస్లింలకు ఇచ్చే అనేక పథకాలు జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చిన తర్వాతే మళ్లీ ముస్లిం సోదరులకు పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయించి వారి సంక్షేమం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, టీడీపీ మైనార్టీ విభాగ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలి

**మంచి పనిలో ఎక్కడా రాజీ పడవద్దు - ఎమ్మెల్యే సునీతకు మహిళా శిరోమణి పురస్కారం - ప్రాచీన శివాలయం ఐముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు**

పెనుకొండ, (చైతన్యరథం): మహిళలు తమ జీవితంలో ఎదురవుతున్న సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. పెనుకొండలోని మార్కెట్ యార్డులో జాబిలి మాసపత్రిక 12వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి సవిత, ఎమ్మెల్యే పరిటాల సునీత, జిల్లా ఎస్పీ రత్న, అధికారులు, మహిళా శిరోమణి పురస్కార గ్రహీతలు, నిర్వాహకులు, మేధావులు, పాత్రికేయ మిత్రులు, పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే సునీత, మంత్రి సవిత, జిల్లా ఎస్పీ రత్నతో పాటు ఇతర ప్రముఖులు ఈ మహిళా శిరోమణి పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ జాబిలి మాసపత్రిక నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. తమ సొంత ఊరిలా భావించే పెనుకొండలో పురస్కారం అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నా రాజకీయ జీవితం ఇక్కడి నుంచే ప్రారంభమైందని గుర్తు చేసుకున్నారు. ప్రతి మహిళ జీవితంలో అనేక కష్ట, నష్టాలు చవి చూస్తుంటారని.. కానీ వాటిన్నింటినీ ఓర్పుగా భరిస్తూ.. కుటుంబాన్ని నెట్టుకొస్తారన్నారు. దీంతో పాటు ఒక్కోసారి ఒడిదుడుకులు కూడా ఎదరవుతుంటాయని.. అలాంటప్పుడు ఎక్కడా కుంగిపోకూడదన్నారు. మనం చేసేది తప్పు కానప్పుడు ఎక్కడా రాజీ పడవద్దన్నారు. మరోవైపు మహిళలకు మొదటి నుంచి ప్రధాన్యం ఇస్తున్నది తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. ఎన్టీఆర్ దగ్గర నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వరకు అంతా మహిళలకే ఎక్కువగా అవకాశాలు దక్కాలని చూశారన్నారు. ఈసారి బడ్జెట్ లో మహిళలకు ఎక్కువగా ప్రధాన్యత ఇచ్చారన్నారు.

**ప్రాచీన శివాలయం ఐముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు**

పెనుకొండ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే సునీత ముందుగా పట్టణంలోని ప్రాచీన శివాలయం ఐముక్తేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ నిర్వాహాకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికున్న ప్రాముఖ్యత గురించి తెలుసుకున్నారు. విజయనగర సామ్రాజ్య పూర్వ రాజధాని నగరమైన పెనుకొండలోని ఈ ఆలయానికి ఒక ప్రత్యేక ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఒకటో దేవరాయలు పెనుకొండలో ఉన్న సమయంలో విజయనగర రాజ్య ఆవిర్భావ కాలానికి చెందిన ఐముక్తేశ్వరాలయాన్ని పునర్ నిర్మించి, శివలింగాన్ని పునః ప్రతిష్ఠ చేసి, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారన్నారు. గర్భగుడి, అంతరాళం, ముఖమండపం, మహామండపం, రంగమండపం,యాగ మండపాలతో ముక్తేశ్వర సన్నిధి సంపూర్ణ గుడిగా భాసిల్లుతోందన్నారు. ఇలా ఎంతో ప్రముఖ్యతగల ఆలయాన్ని సందర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు.



## ఆంధ్ర రాష్ట్రం కోసం అమరజీవి ప్రాణత్యాగం

**టీడీపీ నేతల ఘన నివాళి**



ధర్మవరం, (చైతన్యరథం): అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో పట్టణ తెదేపా నాయకులు ధర్మవరం పట్టణం కాలేజ్ సర్కిల్లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుజాతి కోసం ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం, భాషాప్రయక్త రాష్ట్రాల కోసం పొట్టి శ్రీరాములు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరుడయ్యాడని తెదేపా నాయకులు పొట్టి శ్రీరాములు త్యాగ నిరతిని కొనియాడారు. ఆయన చూపిన తెగింపు ఆయన చూపిన చొరవ ఈ రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడిందని ఆయన చేసిన కృషిని తెలుగు జాతి ఎన్నటికీ మరువదని ఈ సందర్భంగా తెదేపా నాయకులు వ్యాఖ్యానించారు. పొట్టి శ్రీరాములు చూపిన బాటలోనే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ప్రస్తుత సీఎం చంద్రబాబు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం అహర్నిశలు తపన పడుతున్నారని తెదేపా నాయకులు అన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

***వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్***

ధర్మవరం, చైతన్యరథం): ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయం నందు అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆరోగ్యపరంగా పేద ప్రజలకు నాణ్యమైన ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వైద్యానీ అందిస్తూ ఇవాళ ఒక్కరోజే ఎల్ వో సి లు గాని లేక సీఎం రిలీఫ్ ఫండ్ కింద కానీ 47 లక్షల మొత్తాన్ని పేదలకు అందించడం జరిగింది. దీనికి ధర్మవరం నియోజకవర్గం ప్రజల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అదేవిధంగా గత ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యాలు గాలికి వదిలేసి మౌలిక సదుపాయాలు గాలికి వదిలేసి ఆరోగ్య వ్యవస్థను అంతా భ్రష్టు పట్టించారు



అని మంత్రి మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, షాకే ఓబులేష్, రూరల్ అధ్యక్షులు చంద్ర శేఖర్,అంబటి సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో అమరజీవి విగ్రహ ఏర్పాటు హర్షణీయం

***తెలుగు వారిని, తెలుగు ఖ్యాతిని గుర్తించేది టీడీపీ మాత్రమే - అమరజీవి జయంతి వేడుకల్లో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి***




అనంతపురం, (చైతన్యరథం): తెలుగు వారు ఎక్కడ ఉన్నా..తెలుగు ఖ్యాతిని గుర్తించేది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో జరిగిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. నగరంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆయన టీడీపీ నాయకులతో కలసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరజీవి త్యాగం ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం అవతరించిందన్నారు. ఆయన త్యాగాన్ని ఎప్పటికీ మరువలేమన్నారు. భావి తరాలకు ఆయన ఘనత తెలిసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక మంచి నిర్ణయం తీసుకున్నారన్నారు.

పొట్టి శ్రీరాములు 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా అమరావతిలో 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించడంపై హర్షణీయమని ఆయన అన్నారు. ఆయన స్వగ్రామంలో మ్యూజియం ఏర్పాటు, ఆధునిక ఉన్నత పాఠశాలను ఆయన పేరుతో నిర్మిస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారన్నారు. ఆ మహనీయుని విషయంలో గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇలా ఆలోచించలేదన్నారు. ఉన్నత స్థానంలో తెలుగువారిని గౌరవించుకోవడం మన బాధ్యత అని ఎమ్మెల్యే దగ్గుపాటి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాజారావు, మల్లెల దుర్గేశ్, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకట నారాయణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహా, కొత్తూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గోపా మచ్చ నర్సింహులు, కృష్ణం రఘు, తాటి మధు, టీడీపి నాయకులు వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్, యేటూరి మహేష్, వన్నూరప్ప, ఓంకార్ రెడ్డి, బండి కాశి విశ్వనాథ్, గోపాల్ గౌడ్, నెట్టమ్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

***అనంత టీడీపీ కార్యాలయంలో***

అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని రాష్ట్రం ఎప్పటికీ మరువదని అనంతపురం అర్బన్ నియోజకవర్గ టిడిపి నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాల మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన పలు విభాగాలకు సంబంధించిన నాయకులు పాల్గొన్నారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే వారంతా ఒక రాష్ట్రంలో ఉండాలని.. అమరజీవి ఆమరణ నిరాహార దీక్ష



చేసి రాష్ట్రాన్ని సాధించారన్నారు. ఆయన ఆయన అకుంఠిత దీక్ష రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. పొట్టి శ్రీరాములు త్యాగాలను నేటి తరానికి తెలియ చెప్పేలా ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి యువ నాయకుడు సుందర్, కార్పొరేటర్ బాలంజినేయులు, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, టీడీపి ఆర్యవైశ్య నాయకులు తాటి మధు, ఏటూరి మహేష్, కురిడి వెంకటేష్, విజయ్, నాగేంద్ర, కృష్ణం రఘు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, టిడిపి మైనార్టీ విభాగ జిల్లా అధికార ప్రతినిధి జెఎం భాష, మైనార్టీ నాయకుడు రఫీ, టిడిపి నాయకులు వడ్డే వెంకటేష్, పణి తదితరులు పాల్గొన్నారు.

# పాక్ పాలకుల చెలగాటం.. ప్రజలకు ప్రాణ సంకటం



పాకిస్థాన్‌తో శాంతి కోసం ప్రయత్నాలు చేసినప్పుడల్లా శతృత్వం, నమ్మక ద్రోహమే ఎదురయ్యాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచుకోవడం ఇస్లామాబాద్ నాయకత్వంపైనే ఆధారపడి ఉంటుందన్నారు. అమెరికాకు చెందిన లెక్స్ ఫ్రీడ్ మ్యాన్‌తో పాడ్కాస్ట్‌ అనేక అంశాలపై మాట్లాడిన ప్రధాని.. పాక్, చైనాలతో భారత్ సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. “భారత్, పాకిస్థాన్‌లు కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాలనే ఉద్దేశంతో 2014లో నా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నాటి పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను ఆహ్వానించానని, శాంతిని నెలకొల్పేందుకు ప్రయత్నం చేసిన ప్రతిసారి శత్రుత్వం, మోసమే ఎదురయిందని పేర్కొన్నారు. ఇప్పటికీ నిర్ణయం వారి చేతుల్లోనే ఉంది. శాంతి మార్గాన్ని ఎంచుకుంటారని ఆశిస్తున్నా” అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాక్ ప్రజలు శాంతి కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారని, కలహాలు, అశాంతితో వారు అలసిపోయారని అన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో ఎంతోమంది అమాయక చిన్నారులు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఎంతోమంది జీవితాలు నాశనమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దౌత్యపర సంకేతాలు ఇచ్చామని ప్రధాని మోదీ చెప్పారు. విదేశాంగ విధానంపై గతంలో తన విధానాన్ని ప్రశ్నించిన వారు. సార్క్ దేశాధినేతలను ఆహ్వానించడాన్ని చూసి ఆశ్చర్యపోయారని గుర్తుచేశారు. భారత విదేశాంగ విధానం ఎంత పటిష్ఠంగా ఉందో చెప్పడానికి ఇదో నిదర్శనమన్నారు. శాంతి, సామరస్యానికి భారత్ నిబద్ధతతో ఉందని, ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని పంపిందని, అయినప్పటికీ ఆశించిన ఫలితాలు పొందలేకపోయామని అన్నారు.

**ప్రపంచ శ్రేయస్సు కోసం చైనాతో ఆరోగ్యకరమైన పోటీ**

విభేదాలు వివాదాలుగా మారకుండా చూసుకోవడంపైనే తమ దృష్టి ఉంటుందని, అసమ్మతికి బదులు చర్చలకే తాము ప్రాధాన్యం ఇస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. చైనాతో సంబంధాలపై మాట్లాడుతూ.. భారత్, చైనాలు ఆరోగ్యకరమైన పోటీతత్వంతో ముందుకెళ్లాలని కోరుకుంటున్నామని అన్నారు. పోటీతత్వం చెడు కాదని, అది ఎన్నడూ సంఘర్షణకు దారి తీయకూడదన్నారు. ప్రపంచ శ్రేయస్సు కోసం ఇరు దేశాల సహకారం ఎంతో అవసరమని ఉద్ఘాటించారు.

# ఫ్రీడ్‌మాన్ ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ ప్రస్థానం



ప్రధాని నరేంద్ర మోదీ మరో పాడ్కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. అమెరికాకు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిశోధకుడు, పాడ్కాస్ట్ హోస్ట్ లెక్స్ ఫ్రీడ్ మాన్ దీన్ని నిర్వహించారు. మోదీ స్వయంగా ఈ విషయాన్ని ఎక్స్ ద్వారా వెల్లడించారు. ప్రధాని మోదీతో తాను త్వరలోనే పాడ్కాస్ట్ నిర్వహిస్తానని ఫ్రీడ్మాన్ జనవరిలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మోదీతో ఆయన పాడ్కాస్ట్ ఇంటర్వ్యూ నిర్వహించారు. అందులో తన చిన్ననాటి విషయాలు, హిమాలయాల్లో గడిపిన రోజులు, ప్రజా జీవితంలో తన ప్రయాణం సహా అనేక విషయాలను గురించి చర్చించినట్లు మోదీ పేర్కొన్నారు. ఇక, దీన్ని ఆదివారం విడుదల చేయనున్నట్లు ఫ్రీడ్ మాన్ తెలిపారు. తన జీవితంలో అద్భుతమైన ఇంటర్వ్యూల్లో ఇది ఒకటి అని ఆయన వెల్లడించారు. రష్యా మూలాలున్న ఫ్రీడ్మాన్ అమెరికాలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో పరిశోధకుడు. 2018 నుంచి 'లెక్స్ ఫ్రీడ్మాన్' పేరుతో పాడ్కాస్టు నిర్వహిస్తున్నారు. సైన్స్, టెక్నాలజీ, స్పోర్ట్స్, రాజకీయ రంగాల్లోని ప్రముఖులతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీలతో సహా అనేక మందిని ఇంటర్వ్యూ చేశారు. ఆయనకు యూట్యూబ్‌లో 4.5 మిలియన్ల మందికి పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఇదిలా ఉండగా.. ప్రముఖ వ్యాపారవేత్త జిరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహిస్తున్న పాడ్కాస్ట్‌లో ఇటీవల మోదీ పాల్గొన్న సంగతి తెలిసిందే. అందులో రాజకీయాలు, వ్యవస్థాపకత, నాయకత్వ సవాళ్లు వంటి అనేక అంశాలపై ఇరువురూ చర్చించారు.

# రూ.400 కోట్ల పన్నుల చెల్లించాం

**- అయోధ్య ట్రస్ట్**



గత ఐదేళ్లలో ప్రభుత్వానికి పన్నుల రూపేణా దాదాపు రూ.400 కోట్లు చెల్లించినట్లు అయోధ్య శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వెల్లడించింది. ఇటీవలి కాలంలో రామాలయానికి భక్తుల తాకిడి పెరిగిందని తెలిపింది. గతేడాది ఐదు కోట్ల మంది భక్తులు బాలరాముడిని దర్శించుకున్నట్లు ట్రస్ట్ కార్యదర్శి చంపత్ రాయ్ చెప్పారు.

“2020 ఫిబ్రవరి 5 నుంచి 2025 ఫిబ్రవరి 5వ తేదీ మధ్యకాలంలో దాదాపు రూ.400 కోట్ల పన్నులు చెల్లించాం. ఇందులో రూ.270 కోట్లు జీఎస్టీ కాగా, మిగతా రూ.130 కోట్లు ఇతర పన్నులు కట్టాం. ట్రస్ట్ ఆర్థిక వ్యవహారాలను కాగ్ అధికారులు క్రమం తప్పకుండా ఆడిట్ చేస్తుంటారు. మరోవైపు.. అయోధ్యకు వచ్చే భక్తులు, పర్యాటకుల సంఖ్య పది రెట్లు పెరిగింది. ఈ నగరం ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మారింది. దీంతో స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయి. ఇటీవల మహా కుంభమేళా సమయంలో 1.26 కోట్ల మంది అయోధ్యను సందర్శించారు. గతేడాది 16 కోట్ల మంది ఈ నగరానికి రాగా.. అందులో 5 కోట్ల మంది రామాలయాన్ని దర్శించుకున్నారు” అని చంపత్ రాయ్ తెలిపారు.

కొత్తగా నిర్మించిన అయోధ్య రామాలయంలో గతేడాది జనవరి 22న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా రామ్లల్లా విగ్రహ ప్రతిష్ఠ జరిగిన విషయం తెలిసిందే. ట్రస్టు ఆధ్వర్యంలో హిందీ క్యాలెండరు ప్రకారం తొలి వార్షికోత్సవాన్ని జనవరి 11 – 13 తేదీల మధ్య ఘనంగా నిర్వహించినట్లు ట్రస్టు చీఫ్ చంపత్రాయ్ గతంలో వెల్లడించారు.

**మోదీ, నితీష్‌లను కదిలించిన**

# ఓ పుత్తడిబొమ్మ ఆవేదన

**స్వయంగా మాట్లాడిన కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్**



కేవలం ఒక్క మార్కు తక్కువగా వచ్చిందన్న కారణంతో తల్లిదండ్రుల ఒత్తిడి మేరకు ఇష్టమైన సైన్స్ కోర్సును వదిలేసి ఆర్ట్స్ చేరింది ఓ విద్యార్థిని. తన సోదరుల చదువు విషయంలో మాత్రం కన్నవారు ఇలాంటి ఆంక్షలేమీ పెట్టలేదంటూ.. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కన్నీటిపర్యంతమైంది. ఈ విషయం కాస్త కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దృష్టికి వెళ్లడంతో ఆయన స్పందించారు. 11వ తరగతి చదువుతున్న ఆ బాలికకు ఫోన్ చేసి.. సైన్స్ కోర్సులో చేర్పిస్తానంటూ భరోసా కల్పించారు. బిహార్లోని దానా పూర్‌కు చెందిన ఖుష్బూ అనే విద్యార్థిని కథ.! సంబంధిత ఇంటర్వ్యూలో ఖుష్బూ వెల్లడించిన వివరాల ప్రకారం.. పదవ తరగతి పరీక్షల్లో 500కు 400 మార్కులు తెచ్చుకోవాలని ఆమె తల్లిదండ్రులు చెప్పారు. అయితే, 399 మార్కులు వచ్చాయి. దీంతో తనను సైన్స్ కోర్సు తీసుకోనీయకుండా, ఆర్ట్స్‌లో చేర్పించారంటూ ఖుష్బూ వాపోయింది. ఇంట్లో తనపట్ల ఎంతో పక్షపాతం చూపుతారని వాపోయింది. తన సోదరులకు సైన్స్ చదివే అవకాశం లభించిందని.. తాను మాత్రం కేవలం ఒక్క మార్కు తక్కువ రావడం వల్ల ఇష్టమైన కోర్సుకు దూరమైనట్లు ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఇంటర్వ్యూ కాస్తా నెట్టింట వైరల్‌గా మారింది. ఈ క్రమంలోనే అనూహ్యంగా ఖుష్బూకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. సైన్స్ విభాగంలో అడ్మిషన్ గురించి దానాపూర్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడినట్లు ఆమెకు చెప్పారు.

“నచ్చిన సబ్జెక్టు చదువుకునేందుకు.. ప్రధాని మోదీ, సీఎం నీతీశ్ కుమార్ ప్రభుత్వాలు మీకు అండగా ఉన్నాయి. ఈ విషయమై నేను ఇప్పటికే జిల్లా కలెక్టర్ మాట్లాడాను. 'నీట్‌కు కూడా ప్రిపేర్ అవ్వండి. డాక్టర్ కావాలనే మీ కలను నెరవేర్చుకోండి” అని కేంద్రమంత్రి ప్రధాన్ ఖుష్బూకు హామీ ఇవ్వడం విశేషం.

# మిస్టరీగా సుదీక్ష కోణంకి అదృశ్యం

**బీచ్‌లో కుర్చీపై దొరికిన పాత దుస్తులు**

**కొనసాగుతున్న గాలింపు చర్యలు**



డొమినికన్ రిపబ్లిక్‌లో అదృశ్యమైన భారత సంతతికి చెందిన సుధిక్ష కోణంకి అదృశ్యం మిస్టరీగా మారింది. ఆమె ఆచూకీ కోసం పోలీసులు గాలింపు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే ఆమె దుస్తులు బీచ్ వద్ద నున్న లాంజ్ కుర్చీలో ఉన్నట్లు కొన్ని దృశ్యాలు తాజాగా బయటకొచ్చినట్లు మీడియా కథనాలు వెలువడ్డాయి. సుదీక్ష దుస్తులు కొన్ని మట్టిలో కూరుపోయినట్లు గుర్తించారు. ఆమె నీటిలోకి వెళ్లే ముందు వాటిని అక్కడ వదిలి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఆమె చివరి సారిగా ధరించిన దుస్తులు ప్రస్తుతం వీటితో సరిపోలాయి. కాగా.. వర్జీనియాకు చెందిన 20 ఏళ్ల సుదీక్ష కోణంకి ఇటీవల మరో ఐదుగురు అమ్మాయిలతో కలిసి డొమినికన్ రిపబ్లిక్‌లోని ప్రముఖ పర్యాటక పట్టణమైన ప్యూంటా కానా ప్రాంతానికి వెకేషన్‌కు వెళ్లిన సంగతి తెలిసిందే. మార్చి 6వ తేదీన స్థానికంగా ఉన్న రియూ రిపబ్లికా రిసార్ట్ బీచ్ వద్ద చివరిసారిగా కనిపించింది. ఆ తర్వాత ఆమె గదికి తిరిగి రాకపోవడంతో స్నేహితులు పోలీసులను సంప్రదించారు. నాటి నుంచి ఆమె కోసం గాలిస్తున్నారు. సీసీటీవీ దృశ్యాలను పరిశీలించగా.. మార్చి 6వ తేదీ తెల్లవారుజామున 3 గంటల వరకు సుదీక్ష ఆమె స్నేహితులతో కలిసి రిసార్ట్‌లో పార్టీ చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆ తర్వాత ఆమె ఐయోవాకు చెందిన 24 ఏళ్ల టూరిస్టు జాషువా స్టీవెన్ రిబెతో కలిసి బీచ్‌కు వెళ్లినట్లు తేలింది. దీంతో పోలీసులు అతడిని ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు చెబుతున్నాడు. తమ కుమార్తెను ఎవరైనా కిడ్నాప్ చేసి ఉంటారని సుదీక్ష తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆ కోణంలో కూడా దర్యాప్తు చేపట్టాలని పోలీసులను అభ్యర్థించారు. ఈ క్రమంలోనే ఆమె దుస్తులు బీచ్ వద్ద కనిపించాయి.

# బెంగళూరులో నైజీరియా డ్రగ్స్ కిలాడీల అరెస్టు

**రూ.75 కోట్ల విలువైన మాదకద్రవ్యాల స్వాధీనం - ముఠా సభ్యుల కోసం ప్రత్యేక ఆపరేషన్**



అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు విదేశీ మహిళలను అరెస్టు చేశారు. బెంగళూరు విమానాశ్రయంలో వీరి నుంచి రూ.75 కోట్ల విలువైన 37 కిలోల మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మహిళలను నైజీరియాకు చెందిన బాంబా ఫాంటా (31), అబిగైల్ అడోనిస్ (30)గా గుర్తించారు. ఢిల్లీ నుంచి ఎండీఎంఏను ట్రాలీ బ్యాగుల్లో తరలిస్తుండగా వీరిని అదుపులోకి తీసుకున్నట్లు మంగుళూరు పోలీస్ కమిషనర్ అనుపమ్ అగర్వాల్ మీడియాకు వెల్లడించారు. అలాగే, వీరి నుంచి మొబైల్ ఫోన్లు, పాస్పోర్టులతో పాటు రూ.18వేల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిద్దరూ ఢిల్లీలో నివాసం ఉంటూ దేశ వ్యాప్తంగా డ్రగ్స్ అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లుగా పోలీసులు గుర్తించారు. విమానాల్లో ప్రయాణిస్తూ పలు ప్రాంతాలకు డ్రగ్స్ రవాణా చేస్తున్నారని.. ఏడాది కాలంలో ముంబయికి 37 సార్లు, బెంగళూరుకు 22 సార్లు విమాన ప్రయాణాలు చేసినట్లు పోలీసులు వివరించారు. 2020లో ఫాంటా అనే మహిళ బిజినెస్ వీసాపై భారత్‌కు రాగా.. 2016 నుంచే అడోనిస్ భారత్‌లోనే ఉంటున్నట్లు తెలిపారు. గత రెండేళ్లుగా వీరిద్దరూ డ్రగ్స్ ముఠాలో భాగస్వాములయ్యారని అగర్వాల్ వెల్లడించారు. ఆరు నెలల క్రితం మంగళూరులో 15 గ్రాముల ఎమ్ఎమ్ఐతో హైదర్ అలీ అనే వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. అదే విధంగా అంతకు ముందుకు బెంగళూరులో మరో వ్యక్తి ఆరు కిలోల ఎమ్ఎఎమ్ఐతో అధికారుల చేతికి చిక్కాడు. దీనిలో భాగమైన మిగిలిన వారిని కూడా గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ ప్రారంభించారు.



# మంటల్లో నైట్‌క్లబ్

### 50మందికి పైగా దుర్మరణం

*యూరప్‌లోని నార్త్ మెసిడోనియా నైట్ క్లబ్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 50మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. మరో 100మందికి పైగా గాయపడినట్లు అంతర్గత మంత్రిత్వ శాఖ వెల్లడించింది. గంటలు గడిచినా మంటలు అదుపులోకి రాలేదని సమాచారం. నార్త్ మెసిడోనియా రాజధాని స్కోప్జేకు సుమారు 100కి. మీ దూరంలో కొకాని అనే పట్టణంలోని పల్స్ క్లబ్‌లో శనివారం రాత్రి జరిగిన కాన్సర్ట్‌లో దాదాపు 1500మంది పాల్గొన్నారు. అయితే, ఆదివారం తెల్లవారుజామున ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఈవెంట్లో మండే స్వభావం కలిగిన వస్తువుల వాడటంతోనే సీలింగుకు నిప్పు అంటుకొందని ప్రాథమికంగా నిర్ధారించినట్టు స్థానిక మీడియా వెల్లడించింది.*



# పాక్ కాన్వాయ్‌పై బలోచ్ అటాక్

### ఐదుగురు సైనికులు మృతి

*పాకిస్థాన్‌లో సైనికులు ప్రయాణిస్తున్న మిలిటరీ కాన్వాయిపై బాంబు దాడి జరిగింది. ఆదివారం బలూచిస్థాన్‌లోని నోష్కిలో ఈ పేలుడు చోటు చేసుకొంది. దాడిలో ఐదుగురు సైనికులు ప్రాణాలు కోల్పోగా.. మరో 12మందికి తీవ్ర గాయాలైనట్టు మీడియా కథనాలు పేర్కొన్నాయి. అధికారులు జరిపిన ప్రాథమిక దర్యాప్తులో దీనిని ఆత్మాహుతి దాడిగా గుర్తించారు. ఈ విషయాన్ని నోష్కి స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెల్లడించారు. మరోవైపు, ఈ పేలుడులో 90మంది సైనికులను చంపినట్లు బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఓ ప్రముఖ మీడియాకు మెయిల్ పంపింది. "బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ)కు చెందిన ఫిదాయీ యూనిట్ 'మజీద్ బ్రిగేడ్' కొన్ని గంటల క్రితం నోష్కి సమీపంలోని పాక్ మిలిటరీ కాన్వాయిని లక్ష్యంగా చేసుకుంది. దానిలో ఎనిమిది బస్సులు ఉన్నాయి. పేలుడువల్ల ఒక వాహనం పూర్తిగా ధ్వంసమైంది.*

*పేలుడు సంభవించిన తర్వాత బీఎల్‌కు చెందిన ఫతే స్క్వాడ్ వెంటనే మరో బస్సును చుట్టుముట్టింది. దానిలో ఉన్న సైనికులను హతమార్చింది. మా విరోధుల మరణాల సంఖ్య 90కి చేరింది" అని పేర్కొంది. కాగా.. ఇటీవల పాక్‌లోని బలోచిస్థాన్‌లో ప్రయాణికుల రైలును వేర్పాటువాద మిలిటెంట్లు హైజాక్ చేసిన సంగతి తెలిసిందే. మొత్తం 400మంది ప్రయాణిస్తున్న ఈ రైలుపై దాడికి తెగబడ్డారు. ప్రయాణికులను బందీలుగా మార్చి పలువురి ప్రాణాలు తీశారు. ఈ ఘటన జరిగిన అతి కొద్ది కాలంలో మరో దాడికి పాల్పడ్డారు. ఈ పేలుడులో ఐదుగురు సైనికులు మృతి చెందినట్లు లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి తెలిపారు.*

# యూఎస్‌ను వణికిస్తున్న పెనుతుపాను

### - వేర్వేరు ప్రమాదాల్లో 33మంది మృతి



అమెరికాను పెనుతుపాను, టోర్నడోలు వణికిస్తున్నాయి. బలమైన ఈదురు గాలులు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఇప్పటి వరకు 33మంది ప్రాణాలు కోల్పోగా పలువురు గాయపడ్డారు. బలమైన గాలుల కారణంగా ఇళ్ల పైకప్పులు కూలిపోవడంతో పాటు పెద్ద ట్రక్కులు సైతం బోల్తా పడ్డాయి. దుమ్మూధూళితో కూడిన గాలుల కారణంగా 50కి పైగా వాహనాలు ఢీకొన్నాయి. కాన్సాస్‌లో జరిగిన ప్రమాదంలో ఎనిమిదిమంది మృత్యువాతపడినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. మిస్సోరీలోని బేకరర్స్ ఫీల్డ్ ప్రాంతంలో 12 మంది, మిసిసిపీలో ఆరుగురు మృతి చెందగా.. ముగ్గురి ఆచూకీ గల్లంతైంది.

టెక్సాస్‌లో వాహన ప్రమాదాల్లో నలుగురు మరణించారు. అదేవిధంగా.. ఆర్కాన్సాస్ రాష్ట్రంలో మరో ముగ్గురు చనిపోగా.. 29మంది గాయపడ్డారు. గవర్నర్ సారా హుకాబీ శాండర్స్ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. అధ్యక్షుడు ట్రంప్‌తో తాను మాట్లాడానని, ప్రజల రక్షణకు చర్యలు తీసుకొంటామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. పెద్ద ఎత్తున గాలులు వీయడంతో చెట్లు కూలి విద్యుత్ లైన్లు, భవనాలు దెబ్బతిన్నాయి. సెంట్రల్ యూఎస్‌లో దాదాపు 2 లక్షల ఇళ్లతోసహా వాణిజ్య సముదాయాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయినట్టు తెలుస్తోంది. ఈ టోర్నడోలు మరిన్ని వచ్చే అవకాశం ఉందని, అందులో కొన్ని ప్రమాదకర స్థాయిలో ఉండవచ్చని జాతీయ వాతావరణ సేవల విభాగం హెచ్చరికలు జారీ చేసింది. టెక్సాస్, కాన్సాస్, దక్షిణ అమెరికా రాష్ట్రాల్లో దీని ముప్పు ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మార్చిలో ఇలాంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులు అసాధారణమేమీ కాదని, అయితే.. ఈసారి విస్తృతి, తీవ్రత అధికంగా ఉందని జాతీయ వాతావరణ సేవల విభాగం నిపుణుడు బిల్ బంటింగ్ చెప్పారు.

# హూతీలపై అమెరికా సైనిక చర్య

### - భీకర దాడులు.. 31మంది మృతి



యెమెన్‌లోని హూతీలపై అమెరికాలోని ట్రంప్ సర్కారు సైనిక చర్య మొదలుపెట్టింది. యెమెన్ రాజధాని సనా, సదా, అల్‌ఖైదా, రాణాలే లక్ష్యంగా దాడులు జరిగాయి. ఇప్పటి వరకు 31మంది మృతిచెందగా.. 101మంది గాయపడినట్లు హూతీ ఆరోగ్య మంత్రిత్వశాఖ తెలిపింది. మృతుల్లో మహిళలు, చిన్నారులే ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. అమెరికా నౌకలు, విమానాలపై హూతీలు దాడులు చేయడాన్ని సహించేది లేదని యూఎస్ 'సెంట్రల్ కమాండ్' పేర్కొంది. ఇక అగ్రరాజ్య దాడులను హూతీ పొలిటికల్ బ్యూరో యుద్ధనేరంగా అభివర్ణించింది. యెమెన్ దళాలు ప్రతిస్పందించేందుకు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించింది. తిరుగుబాటు దారులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భగ్గుమన్నారు. 'హూతీలు మీ సమయం ఆసన్నమైంది. మీ దాడులు వెంటనే ఆపేయాలి. ఊహించని పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది' అని ఆయన ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు. ప్రపంచ జలమార్గాల్లో అమెరికా వాణిజ్య, యుద్ధ నౌకలు స్వేచ్ఛగా వెళ్లకుండా ఏ ఉగ్రశక్తీ ఆపలేదన్నారు. హూతీలకు మద్దతు ఇవ్వడాన్ని నిలిపివేయాలని ఇరాన్‌ను హెచ్చరించారు. వారి చర్యలకు ఇరానే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ట్రంప్ హెచ్చరించారు.

***ఈజిప్ట్‌లోకి హూతీల క్షిపణి?***

హూతీ తిరుగుబాటుదారులపై అమెరికా ఉక్కుపాదం మోపిన విషయం తెలిసిందే. యెమెన్‌లో చేపట్టిన దాడుల్లో 30మందికి పైగా మృతి చెందారు. ఇదే సమయంలో హూతీలు ప్రయోగించినట్టు భావిస్తున్న ఓ క్షిపణి ఈజిప్టును తాకినట్టు తెలుస్తోంది. సినాయ్ ద్వీపకల్పంలోని తీరప్రాంత నగరమైన శర్మ్ ఎల్-షేక్‌కు సమీపంలో పడింది. ప్రాణనష్టం వివరాలు తెలియరాలేదు. అయితే, ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకుని ఆ క్షిపణిని ప్రయోగించారా? అనే అంశంపై ఐడీఎఫ్ దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం. ఇజ్రాయెల్‌పై తమ దాడులను పునఃప్రారంభిస్తామని ఇటీవల హూతీలు ప్రకటించిన నేపథ్యంలో.. టెల్అవీవ్ ఇప్పటికే అప్రమత్తమైంది. డ్రోన్, క్షిపణి దాడులు జరిగే అవకాశం ఉందని హెచ్చరించింది.

హూతీలకు మద్దతు ఇవ్వడాన్ని నిలిపివేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు చేసిన హెచ్చరికను టెహ్రాన్ ఖండించింది. హూతీల దాడుల్లో తమ దేశానికి ఎటువంటి ప్రమేయం లేదని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ చీఫ్ జనరల్ హుస్సేన్ సలామీ స్పష్టం చేశారు. మిలిటెంట్ గ్రూపుల విధానాల రూపకల్పన విషయంలో తమ పాత్రేమీ లేదన్నారు. ఇరాన్ విదేశాంగశాఖ మంత్రి అబ్బాస్ స్పందిస్తూ.. హూతీలపై అమెరికా దాడులను నిలిపివేయాలన్నారు. తమ విదేశాంగ విధానాలను అమెరికా నిర్దేశించలేదన్నారు. ఇక అగ్రరాజ్య దాడులను హూతీ పొలిటికల్ బ్యూరో యుద్ధనేరంగా పేర్కొంది.

### తొమ్మిది నెలలు అంతరిక్షంలోనే..

# వ్యోమగాములకు అదనంగా వచ్చేదెంతంటే..?



అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ఎనిమిది రోజుల పర్యటనకు వెళ్లిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు సుమారు తొమ్మిది నెలల అక్కడే గడపాల్సి వచ్చింది. చివరకు స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అక్కడకు వెళ్లడం, ఐఎస్ఎస్ విజయవంతంగా అనుసంధానం కావడంతో.. ఆ ఇద్దరు భూమ్మీదకు వచ్చేందుకు మార్గం సుగమమైంది. అయితే, వ్యోమగాముల జీతభత్యాల గురించి కొంత సమాచారం తెలిసినప్పటికీ.. సుదీర్ఘకాలం అంతరిక్షంలోనే ఉండిపోయినందుకు నాసా వీరికి ఏమైనా అదనంగా చెల్లిస్తుందా? అనే అంశం ఆసక్తికరంగా మారింది. అంతరిక్షంలో నిర్దేశిత సమయంకన్నా ఎక్కువకాలం పనిచేసిన ఈ వ్యోమగాములకు అదనంగా ఎలాంటి చెల్లింపులు ఉండవని నాసా విశ్రాంత వ్యోమగామి క్యాడీ కోలమన్ పేర్కొన్నారు. ఫెడరల్ ఉద్యోగులు అయినందువల్ల.. అంతరిక్షంలో వారు పనిచేసిన కాలాన్ని భూమ్మీద సాధారణ పర్యటన చేసినట్లుగానే పరిగణిస్తారని చెప్పారు.

సాధారణంగా వచ్చే జీతంతోపాటు ఐఎస్ఎస్ ఆహారం, బస ఖర్చులను నాసా భరిస్తుందన్నారు. ఇటువంటి అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నప్పుడు మాత్రం అదనంగా రోజుకు నాలుగు డాలర్లు (సుమారు రూ.348) మాత్రమే వచ్చే అవకాశం ఉందన్నారు. 2010-11లో మిషన్‌లో భాగంగా 159 రోజులపాటు ఐఎస్ఎస్‌లో ఉన్నానని, అందుకు మొత్తంగా 636 డాలర్లు మాత్రమే అదనంగా చెల్లించారన్నారు. ఈ లెక్కన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లకు తొమ్మిది నెలలకుగాను దాదాపు 1100 డాలర్లు (సుమారు రూ. లక్ష) మాత్రమే అదనంగా పొందే అవకాశం ఉందని తెలుస్తోంది.

జీతం ఎంత..?

నాసా ఉద్యోగులు.. అమెరికా ప్రభుత్వ ఉద్యోగులు పొందే జీతభత్యాలే పొందుతారు. వ్యోమగాములకు జనరల్ షెడ్యూల్ జీఎస్-13నుంచి జీఎస్-15 కింద చెల్లింపులు ఉంటాయి. సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు అత్యధిక గ్రేడ్ జీఎస్-15 గ్రేడ్ పే జీతం అందుకుంటున్నారు. దీని ప్రకారం.. వార్షిక వేతనం 1,24,133 డాలర్ల నుంచి 1,62,672 డాలర్ల (సుమారు రూ.1.08 కోట్ల నుంచి రూ.1.41కోట్లు) మధ్యన ఉంటుందని సమాచారం.

ఇదిలాఉంటే, గతేడాది జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక స్టార్‌లైనర్‌లో సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్ ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. అయితే, స్టార్‌లైనర్‌లో సమస్యలు తలెత్తడంతో వారిద్దరూ లేకుండానే అది భూమిపైకి చేరింది. దీంతో వారిని తీసుకువచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ పలు అవాంతరాలు ఎదురయ్యాయి. చివరకు దాదాపు తొమ్మిది నెలల తర్వాత సునీతా, విల్మోర్లు భూమికి తిరిగి రానున్నారు.

# కివీస్ చేతిలో పాక్ చిత్తు



పాకిస్థాన్‌తో అయిదు మ్యాచ్‌లో టీ20 సిరీస్‌లో న్యూజిలాండ్ శుభారంభం చేసింది. ఆదివారం జరిగిన తొలి మ్యాచ్‌లో కివీస్ 9 వికెట్ల తేడాతో పాక్‌ను చిత్తుచేసింది. 2026 టీ20 ప్రపంచకప్ లక్ష్యంగా కొత్త కెప్టెన్ సల్మాన్ ఆఘా ఆధ్వర్యంలో బరిలో దిగిన పాక్.. తొలి మ్యాచ్లోనే తడబడింది. కివీస్ పేసర్ల దెబ్బకు మొదట పాక్ 18.4 ఓవర్లలో 91 పరుగులకే కుప్పకూలింది. 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' జేమీసన్ (3/8), జాకబ్ డఫీ (4/14), ఇష్ సోధి (2/27) విజృంభించడంతో పాక్ బ్యాటర్లు పెవిలియన్‌కు వరుస కట్టారు. సల్మాన్ ఆఘా (18), ఖుషిల్ షా (32: 30 బంతుల్లో 3×6), జహాందాద్ ఖాన్ (17) మాత్రమే రెండంకెల స్కోర్లు సాధించగలిగారు. అనంతరం కివీస్ ఆడుతు పాడుతూ లక్ష్యాన్ని ఛేదించింది. ఓపెనర్లు టిమ్ సీఫెర్ట్ (44: 29 బంతుల్లో 7×4, 1×6), ఫిన్ అలెన్ (29 నాటౌట్: 17 బంతుల్లో 2×4, 2×6) చెలరేగడంతో ఆ జట్టు 10.1 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి విజయాన్నందుకుంది. మంగళవారం రెండో టీ20 జరుగనుంది.

# అంబటి రాయుడు అదరహో

## -IMLT 20 టోర్నీ ఛాంపియన్‌గా ఇండియా మాస్టర్స్



ఇండియా మాస్టర్స్.. ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ ఛాంపియన్ గా అవతరించింది. తాజాగా జరిగిన ఫైనల్ మ్యాచ్ లో వెస్టిండీస్ మాస్టర్స్ పై విజయం సాధించింది. 6 వికెట్ల తేడాతో గెలుపొందింది.

149 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇండియా మాస్టర్స్.. 17.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఓపెనర్ అంబటి రాయుడు(50 బంతుల్లో 9×4, 3×6 సాయంతో 74 పరుగులు) హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ (18 బంతుల్లో 2×4, 1×6 సాయంతో 25 పరుగులు), గుర్ కీరత్ సింగ్ (14) రాణించారు. చివర్లో క్రీజులోకి వచ్చిన యువరాజ్ సింగ్ (13), స్టువర్ట్ బిన్నీ (16) అజేయ్ పరుగులు చేశారు. వెస్టిండీస్ బౌలర్లలో అష్లే నర్స్ 2 వికెట్లు తీశాడు. టినో బెస్ట్, బెన్ తలో వికెట్ దక్కించుకున్నారు.

అంతకుముందు బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 148 పరుగులు సాధించింది. మొదట దూకుడుగానే ఇన్నింగ్స్ మొదలు పెట్టిన విండీస్ లో ఓపెనర్ స్మిత్ (35 బంతుల్లో 6×4, 2×6 సాయంతో 45 పరుగులు) అద్భుతంగా రాణించాడు. కెప్టెన్ బ్రియాన్ లారా (6), పెర్కిన్స్ (6) త్వరగానే పెవిలియన్ చేరారు. నదీమ్ బౌలింగ్‌లో పెర్కిన్స్ ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. ఆ వెంటనే వినయ్‌కుమార్ బౌలింగ్‌లో నేగికి క్యాచ్ ఇచ్చి లారా ఔట్ అయ్యాడు.

రెండో డౌన్‌లో వచ్చిన సిమన్స్ (41 బంతుల్లో 5×4, 1×6 సాయంతో 57 పరుగులు) హాఫ్ సెంచరీ చేసి జట్టుకు మంచి స్కోర్ అందించాడు. స్మిత్ బౌల్డయ్యాడు. భారత్ మాస్టర్స్ బౌలర్లలో వినయ్ కుమార్ 3 వికెట్లు తీయగా.. నదీమ్ 2 వికెట్లు పడగొట్టాడు. నేగి, బిన్నీ తలో వికెట్ దక్కించుకున్నారు.

# ఛాంపియన్స్ ట్రోఫీలో పాక్ పేలవ ప్రదర్శన!

## - పాకిస్థాన్ కెప్టెన్

ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో పేలవ ప్రదర్శనతో లీగ్ స్టేజ్ లోనే ఇంటి ముఖం పట్టిన పాకిస్థాన్.. మళ్లీ అదే తీరును కనబరిచింది. తాజాగా న్యూజిలాండ్‌తో జరుగుతోన్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌నూ ఘోర ఓటమితో ప్రారంభించింది. తొలి టీ20లో 9 వికెట్ల తేడాతో ఓటమిని అందుకుంది.

మొదట బ్యాటింగ్ కు దిగిన పాకిస్థాన్.. కివీస్ ఫాస్ట్ బౌలర్ల దెబ్బకు కుప్పకూలింది. 18.4 ఓవర్లలో కేవలం 91 పరుగులే చేసి ఆలౌట్ అయింది. బ్యాటర్లలో కుష్దిల్ షా(32) పరుగులు చేయగా.. మిగతా వారు విఫలమయ్యారు. మొదటి ఓవర్ నుంచే పాకిస్థాన్ బ్యాటర్లను.. న్యూజిలాండ్ బౌలర్లు ఓ ఆట ఆడుకున్నారు. జాకబ్ డఫీ 4 వికెట్లతో పాకిస్థాన్ పతనాన్ని శాసించ్షడు. కైల్ జేమిసన్ మూడు, ఇష్ సోది రెండు వికెట్లు తీశారు.

ఒక్క వికెటే..

లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ ఒక్క వికెట్ కోల్పోయి 10.1 ఓవర్లలో ఛేదించింది. న్యూజిలాండ్ ఓపెనర్ టిమ్ సీఫర్ట్ కేవలం 29



బంతుల్లో 7 ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 44 పరుగులు చేశాడు. ఆ తర్వాత ఫిన్ అలెన్(29), రాబిన్‌సన్(18) మ్యాచ్‌ను అజేయంగా నిలిచి ముగించారు.

వాస్తవానికి ... ఈ సిరీస్ కోసం స్టార్ బ్యాటర్లపై వేటు వేసి, కొత్త ఆటగాళ్లను పీసీబీ ఎంపిక చేసింది. కానీ వాళ్లు కూడా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయారు. పైగా పాకిస్థాన్ కూడా ఓటమి చెందడంతో.. ఆ జట్టుపై విమర్శలు కురిపిస్తున్నారు. మీమ్స్ రూపంలో ఆ జట్టును తెగ ట్రోల్ చేస్తున్నారు.

తిరిగి పుంజుకుంటాం..

మ్యాచ్ ఓటమిపై పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అఘా మాట్లాడుతూ.. "కష్టంగా అనిపించింది. మేం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేకపోయాం. కానీ మేము తిరిగి పుంజుకోవాలి. వారు నిజంగా బాగా బౌలింగ్ చేశారు. కాస్త సీమ్ మూమెంట్ కూడా ఉంది. మా తప్పిదాలను ఏంటో పరిశీలించుకుని, తదుపరి మ్యాచ్ లో అవి పునరావృతం కాకుండా చూస్తాం. మాకు ముగ్గురు అరంగేట్ర ఆటగాళ్ళు ఉన్నారు. వారు ఎక్కువ మ్యాచులు ఆడితే, మరింత నేర్చుకుంటారు. న్యూజిలాండ్‌లో కొత్త బంతి కొంతవరకు పనిచేస్తుంది. మాకు మంచి బౌలర్లు ఉన్నారు. తదుపరి మ్యాచ్‌లో మేము బాగా రాణించాలని ఆశిస్తున్నాను." అని అన్నాడు.



# పాక్ క్రికెటర్‌కు గట్టి షాక్

## క్యాప్‌పై 804..

## రూ.14 లక్షలు జరిమానా విధించిన పీసీబీ

పాకిస్థాన్ ఆల్‌రౌండర్ అమీర్ జమాల్‌కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) గట్టి షాకిచ్చింది. నిబంధనలను ఉల్లఘించినందుకు గాను అతడికి భారీ జరిమానా విధించింది. అతడితో పాటు పలువురు పాక్ క్రికెటర్లపై కూడా జరిమానా విధించింది పీసీబీ. ఇంతకీ ఆ క్రికెటర్లు ఏం చేశారంటే?

సంఘీభావం తెలపాలనే ఉద్దేశ్యంతో..

జమాల్ స్వదేశంలో ఆడిన ఓ టెస్టు మ్యాచ్ లో తన క్యాప్‌పై 804 నెంబర్ ను రాసుకుని కనిపించాడు. జైలు శిక్ష అనుభవిస్తున్న పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ బ్యాడ్జ్ నెంబర్ కూడా 804. ఇమ్రాన్‌కు సంఘీభావం తెలపాలనే ఉద్దేశ్యంతోనే జమాల్ తన టెస్ట్ క్యాప్‌పై ఈ నెంబర్ రాసుకున్నట్లు తెలిసింది.

విచారణ జరిపించి..

దీన్ని గుర్తించిన పీసీబీ జమాల్‌పై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటున్నట్లు కథనాలు వస్తున్నాయి. 1.4 మిలియన్ల (భారత కరెన్సీలో సుమారు రూ.14 లక్షలు) భారీ జరిమానాను పీసీబీ విధించిందట. అలానే జమాల్ తో పాటు క్రమశిక్షణా రాహిత్యంగా వ్యవహరించిన పలువురు క్రికెటర్లపై కూడా కొరడ ఝుళపించింది పీసీబీ.

ఆ ప్లేయర్స్ పై కూడా..

జరిమానా పడిన ప్లేయర్స్‌లో జమాల్‌తో పాటు సైమ్ అయూబ్, సల్మాన్ అఘా, సుఫీయాన్ ముఖీమ్, అబ్దుల్లా షఫీక్, అబ్బాస్ అఫ్రిది, ఉస్మాన్ ఖాన్ ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, పాకిస్థాన్ క్రికెట్‌లో యాక్టివ్‌గా ఉన్న క్రికెటర్లు, కోచింగ్ స్టాఫ్.. రాజకీయాల గురించి మాట్లాడకూడదని బోర్డు ఇప్పటికే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

# వారిద్దరినీ ఎదుర్కోవడం కష్టం! : చాహల్

గత కొన్ని రోజులుగా వార్తల్లో తెగ చర్చనీయాంశమవుతోన్న టీమిండియా సీనియర్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ మరోసారి వార్తల్లో నిలిచాడు. తాజాగా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ లో కొత్త గర్ల్ ఫ్రెండ్‌తో (రూమర్) కలిసి మైదానంలో సందడి చేసిన అతడు.. తాజాగా ఐపీఎల్ 2025 సీజన్ కోసం ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఈ క్రమంలోనే తాజాగా.. తనకు సవాల్ విసిరే బ్యాటర్లు ఎవరో పేర్లు తెలిపాడు. వారిలో కోహ్లీ, రోహిత్ లేకపోవడం గమనార్హం.

చాహల్.. ఈసారి పంజాబ్ కింగ్స్ తరపున ఐపీఎల్ 2025 బరిలోకి దిగబోతున్నాడు. రూ.18 కోట్లు పెట్టి మరీ అతడని పంజాబ్ కింగ్స్ సొంతం చేసుకుంది. ఈ జట్టుకు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. అయితే తాజాగా ఓ చిట్ చాట్‌లో పాల్గొన్న చాహల్.. సన్ రైజర్స్ హైదరాబాద్ హెన్రిచ్ క్లాసెన్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ నికోలస్ పూరన్ బలమైన బ్యాటర్లు అని చెప్పాడు. వారు భారీ సిక్స్‌లు బాదుతారని పేర్కొన్నాడు.

"నాకు టఫెస్ట్ బ్యాటర్లు ఇద్దరు. ఒకరు హెన్రిచ్ క్లెసెన్. ఇంకొకడు నికోలస్ పూరన్. వాళ్లకు చాలా శక్తి ఉంది. బంతులను బలంగా బాదుతారు. ఎడ్జెస్ లోనూ సిక్స్ లు బాదుతారు. వాళ్లకు బౌలింగ్ వేయడం సవాల్ గా ఉంటుంది. అలానే వాళ్లపై నేను కూడా సిక్స్‌లు బాదాను. బానే రాణించాను. అయితే నేను బౌలింగ్ చేసేటప్పుడు ప్రత్యర్థి ఫేమ్ చూడను. స్టార్ బ్యాటర్లా లేదా చిన్న బ్యాటర్లా అనేది చూడను. ఎందుకంటే వాళ్ల ఫేమ్ చూస్తే మనపై ఒత్తిడి పెరుగుతుంది. నా దగ్గర బంతి ఉంది, వాళ్ల దగ్గర బ్యాట్ ఉంది అంతే. నేను యుద్ధంలో గెలవాలి అంతే. నేను 6.5 అడుగుల ఎత్తు ఉండక పోవచ్చు. వెడల్పైన ఛాతీ లేకపోవచ్చు. నా మెదడే నా బలం. నేను దానిపైనే మాత్రం ఫోకస్ చేస్తాను." అని చెప్పుకొచ్చాడు. అలానే ఈ ఐపీఎల్ కొత్త సీజన్‌లో కొత్త అవతారం ఎత్తేందుకు తాను సిద్ధ మంటూ చాహల్ ఇటీవలే ఓ వీడియోలో చెప్పాడు. అవకాశం ఇస్తే ఓపెనర్ గా రాణిస్తానని అన్నాడు.






# పుష్ప-ర్యాంపేజ్ ఎప్పుడంటే?

అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్లో తెరకెక్కిన సూపర్ హిట్ చిత్రం 'పుష్ప'. కొనసాగింపుగా గతేడాది 'పుష్ప: ది రూల్ విడుదలై సెన్సేషన్ క్రియేట్ చేసింది. 'పుష్ప 1, 2లకు సీక్వెల్ పార్ట్ -3 ఉంటుందని ఇప్పటికే చిత్ర బృందం ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే పార్ట్-3 రిలీజ్ ఎప్పుడుంటుందనే విషయాన్ని తాజాగా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాత రవిశంకర్ వెల్లడించారు. రాబిన్‌హుడ్ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఆయన 'పుష్ప' సీక్వెల్‌పై మాట్లాడారు. 2028లో 'పుష్ప 3'ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనుకుంటున్నట్లు చెప్పారు. అల్లు అర్జున్ ప్రస్తుతం తన తదుపరి ప్రాజెక్టు పనులపై దృష్టి పెట్టారని వెల్లడించారు. 'పుష్ప ది రైజ్, ది రూల్‌కు కొనసాగింపుగా 'పుష్ప 3: ది ర్యాంపేజ్ రూపొందనున్నట్లు ఇప్పటికే టీమ్ వెల్లడించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ 'పార్ట్ 2' క్లైమాక్స్‌లో పుష్పరాజ్‌పై ఒక వ్యక్తి బాంబు దాడికి పాల్పడిన సీన్‌తో సస్పెన్స్‌గా ముగించారు. 'పార్ట్ 3'లో విజయ్ దేవరకొండ కీలక పాత్రలో నటించనున్నారంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఆయా కథనాలపై కథానాయిక రష్మిక స్పందించారు. "మీలాగే నాక్కూడా ఆ విషయం గురించి తెలియదు. దర్శకుడు సుకుమార్ ప్రతి విషయంలో సస్పెన్స్ కొనసాగిస్తారు. చివరి వరకూ విషయాన్ని బయట పెట్టరు. ప్రేక్షకుల మాదిరిగానే నేను కూడా క్లైమాక్స్‌లో కనిపించిన ఆ వ్యక్తి ఎవరో తెలుసుకోవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నా" అని చెప్పారు. మరోవైపు, అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ ప్రాజెక్ట్‌పై దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. త్వరలో దీనిగురించి అధికారిక ప్రకటన రావొచ్చు.

# చిరుకి.. ఓ ఫ్లాష్‌బ్యాక్ ఉంది!



మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్ స్క్రిప్ట్‌పై ఎక్కువ టైమే పెడుతున్నారు. కొద్దిరోజుల క్రితమే ఫస్టాఫ్‌ను లాక్ చేశామని చెప్పిన చిత్రబృందం.. సెకండ్ హాఫ్‌పై గట్టిగానే వర్క్ చేస్తున్నారట. సెకండ్ హాఫ్‌లో ఫుల్ ఫన్ ఎలిమెంట్స్‌తో పాటు యాక్షన్ సీక్వెన్స్ ఉంటాయని.. అందుకు తగ్గట్టు సెకండ్ హాఫ్‌లో మెగాస్టార్ పాత్రపై ఓ ఫ్లాష్ బ్యాక్‌ను ప్లాన్ చేశారని సమాచారం. ఈ ఫ్లాష్ బ్యాక్‌లో మెగాస్టార్ పాత్ర రాయలసీమ నేపథ్యంలో ఉంటుందని తెలుస్తోంది. ఇక ఈ చిత్రం జూన్‌లో ప్రారంభమవుతుందని ఇప్పటికే చిరు తెలిపారు. 'ఈ సినిమా పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని.. మూవీసెట్స్‌లో అడుగుపెట్టేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తు న్నానని చిరు ఇప్పటికే ప్రకటించారు. ఈ సినిమా కచ్చితంగా అభిమానులకు నచ్చుతుందని కూడా మెగాస్టార్ చిరంజీవి ప్రామిస్ చేశారు. సాహు గారపాటి, సుస్మిత (చిరంజీవి కుమార్తె) సంయుక్తంగా సినిమాని నిర్మిస్తారని చిరు చెప్పడం తెలిసిందే.

## బ్లో అప్



లావణ్య

# కరోడ్‌పతి తరువాతే.. కల్కి?



"కల్కి 2898 ఏడీ"తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్నాడు ప్రభాస్. అటు కలెక్షన్స్‌లోనూ సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేశాడు. ఆ ప్రాజెక్టుకు కొనసాగింపుగా రావాల్సిన 'కల్కి 2' విశేషాల కోసం సినీప్రియులు ఆసక్తిగా ఎదురు చూడటం తెలిసిందే. ముఖ్యంగా ప్రభాస్ ఫ్యాన్స్ 'కల్కి 2' అప్‌డేట్స్ కోసం వెయిట్ చేస్తున్నారు. రెడీ కావాల్సిన క్రేజీ సీక్వెల్‌పై అమితాబ్ బచ్చన్ ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. 'కౌన్ బనేగా కరోడ్‌పతి' పూర్తిచేసిన తర్వాత.. కల్కి-2 బోర్డులోకి వస్తానన్నది ఆయనిచ్చిన అప్‌డేట్. కల్కి సీక్వెల్ షూటింగ్ మేలో ప్రారంభమవుతుందని, జూన్ 15 వరకు షెడ్యూల్ ఉంటుందని అంటున్నారు. 'కల్కి 2898 ఏడీ'లో కీలకపాత్ర పోషించిన దీపికా పదుకొణె.. పార్ట్-2లోనూ కొన్ని సన్నివేశాల్లో అమ్మగా కనిపించనుంది. ఆ మధ్య నిర్మాతలు స్వప్న- ప్రియాంక మాట్లాడుతూ.. 'కల్కి 2898 ఏడీ'తోపాటే సీక్వెల్‌కు సంబంధించిన షూట్‌ను కొంతమేర తీయడం జరిగిందన్నారు. పార్ట్-2కు సంబంధించి 35 శాతం షూట్ పూర్తైందన్నది నిర్మాతల మాట.

# తొలి అడుగుకు 'శుభం' కార్డు



నటి సమంత ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పేరుతో సొంత నిర్మాణ సంస్థ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ సంస్థలో తొలి చిత్ర నిర్మాణం విజయవంతంగా పూర్తయినట్టు సామ్ ప్రకటించింది. 'శుభం' పేరుతో ముస్తాబైన సినిమాని 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించారు. సి మల్లిరెడ్డి, శ్రియ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. 'వినోదంతో పాటు థ్రిల్లింగ్ అంశాలతో నిండిన ఆసక్తికర కథతో చిత్రం రూపొందింది. ట్రాలాలా బ్యానర్‌పై దీన్నే తొలి సినిమాగా ఎందుకు ఎంచుకున్నామో త్వరలోనే అందరికీ తెలుస్తుంది" అని సమంత తెలిపింది. చిత్రంలో ఆమె అతిథి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఈ సినిమాకి రచయిత వసంత్ మరిగంటి, కూర్పు ధర్మేంద్ర కాకర్ల, ఛాయాగ్రహణం మృదుల్ సుజిత్ సేన్.



# జాగ్రత్త.. విలన్ వస్తున్నాడు!

ప్రయోగాత్మక కథలతో మెప్పించే మలయాళ అగ్రకథానాయకుడు మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'ఎల్2:ఎంపురాన్'. పృథ్వీరాజ్ సుకుమారన్ తెరకెక్కిస్తున్నారు. సినిమా 27న రానున్న సంగతి తెలిసిందే. అయితే సినిమా విడుదల వాయిదా పడనున్నట్టు కొన్ని రోజులుగా నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ చిత్రం అనుకున్న సమయానికే థియేటర్లలోకి రాబోతుందంటూ సామాజిక మాధ్యమాల వేదికగా మరో కొత్త పోస్టర్ను పంచుకున్నారు పృథ్వీరాజ్. "సరైన సమయమిది.

అందరూ జాగ్రత్తగా ఉండండి. విలన్ మీ కోసం వచ్చేస్తున్నాడు. తాను సిద్ధంగా లేదని ప్రపంచాన్ని ఒప్పించడానికి విలన్ ప్రయత్నిస్తున్నాడు. కానీ అది అతడి గొప్ప ట్రిక్' అని వ్యాఖ్యల్ని జోడించాడు. లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న సినిమాను విజయవంతమైన 'లూసిఫర్'కు సీక్వెల్‌గా తీర్చిదిద్దుతున్నారు.




# క్రిష్-4.. కష్టమేనా?

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ నటించిన చిత్రాల్లో 'క్రిష్'కు ప్రేక్షకుల్లో ఉన్న ఆదరణ వేరే లెవెల్. ఆ చిత్రానికి కొనసాగింపుగా 'క్రిష్ 3' తెరకెక్కి సక్సెస్ అందుకుంది. ఈ ఫ్రాంచైజీలోనే 'క్రిష్ 4' రూపొందిస్తామని హృతిక్ తండ్రి, దర్శకుడు రాకేశ్ రోషన్ ప్రకటించారు. బడ్జెట్ పరిణామాల రీత్యా సినిమా ఆలస్యం కావొచ్చని తెలుస్తోంది. బడ్జెట్ కారణాలరీత్యా ప్రాజెక్టుకు కొత్త దర్శకుడిని ఎంచుకోవాలని అనుకుంటున్నట్టు ఇప్పటికే రాకేశ్ ప్రకటించారు కూడా. 'క్రిష్' ఫ్రాంచైజీకి ప్రేక్షకుల్లో ఉన్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో హాలీవుడ్‌స్థాయిలో దీన్ని రూపొందించాలని టీమ్ భావించింది. ఇందులో భాగంగా హృతిక్ స్నేహితుడు, దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ దీనిని నిర్మించేందుకు ముందుకొచ్చారు. తనకు సుపరిచితమైన కరణ్ మల్హోత్రను సైతం ఇందులో భాగం చేశారు సిద్ధార్థ్. ఈ క్రమంలోనే కరణ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారంటూ గత కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం.. బడ్జెట్ విషయంలో సిద్ధార్థ్ ఆనంద్ ఆలోచనలో పడ్డారని, ఆయన నిర్మాణ బాధ్యతల నుంచి వైదొలగారని బీటౌన్‌లో ప్రచారం మొదలైంది. కరణ్ కూడా పక్కకు జరిగారని తెలుస్తోంది. 'క్రిష్', 'క్రిష్ 3' చిత్రాలకు దర్శకత్వం వహించిన రాకేశ్ రోషనే మళ్లీ దర్శకత్వ బాధ్యత భుజాని కెత్తుకుంటారని భావించినా.. దీనిపై ఆయన క్లారిటీ ఇచ్చేశారు. తాను దర్శకత్వం చేయడం లేదని, ఆ బాధ్యత వేరే దర్శకుడి చేతిలో పెట్టాలనుకుంటున్నట్లు చెప్పారు. అనుకున్న విధంగా సినిమా వస్తుందా? లేదా? అనేది మాత్రమే తాను చూస్తానని తెలిపారు. ప్రస్తుత కాలంలో తాను ఆ చిత్రానికి దర్శకత్వం వహించినా అది సక్సెస్ అవుతుందో? లేదో? చెప్పలేనని కూడా రాకేశ్ వ్యాఖ్యానించారు. మొత్తంగా ప్రాజెక్టుపై అనుమానాలు ముసురుతున్నాయి.